# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం


2లో...

మట్టంపల్లి జనవరి 10
ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల


నల్లగొండ **వార్త**



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 11, జనవరి 2023 | 16 పేజీలు




- ప్రమాదవశాత్తు కారు కాలువలో పడి ఐదుగురు మృతి
- ఒకరికి తీవ్రగాయాలు
- సిద్దిపేట జిల్లా జగదేవపురం మండలం మునిగడప వద్ద ఘటన
- బీబీ నగర్‌లో విషాద ఛాయలు

# దైవ దర్శనానికి వెళ్లి తిరిగిరాని లోకానికి



**బీబీ నగర్, ప్రభాతవార్త :** వేములవాడ రాజరాజేశ్వరి స్వామి దర్శనం చేసుకుని తిరిగి వస్తూ ఇంకొన్ని గంటల్లో తమ గమ్య స్థానానికి చేరుకుంటామని తమ కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడిన మరుక్షణంలోనే ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు తిరిగిరాని లోకాలకు వెళ్లారు. ఈ సంఘటనతో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి.

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో నివాసముంటున్న బొల్లు సమ్మయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం

2 లో..



# 18 నుంచి కంటి వెలుగు

- రెండవ విడత కంటి వెలుగు నిర్వహణకు చర్యలు
- మండల స్థాయిలో కొనసాగుతున్న సమావేశాలు


2లో...

**నడిగూడెం, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ఈ నెల 18న ప్రారంభం కానుంది. ఈ మేరకు ఒకవైపు ప్రభుత్వం, మరో వైపు వైద్యాధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నెల 12లోపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలు, మున్సిపాలిటీ కేంద్రాల్లో సమావేశాలు నిర్వహించి కార్యక్రమ విజయవంతానికి ప్రణాళికలను రూపొందించాల్సి ఉంటుంది. ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులను సమావేశాలకు ఆహ్వానించి కంటి వెలుగు నిర్వహణపై చర్చిస్తారు.

రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం 100 రోజుల పాటు కొనసాగించనున్నందున పకడ్బందీ నిర్వహణకు ముందస్తుగా ప్రణాళికను రూపొందించుకుని ముందుకు సాగేందుకే సమావేశాలు నిర్వహిస్తూ సూచనలు, సలహాలు ఇస్తున్నారు. వైద్య సిబ్బంది ఇదే పనిలో నిమగ్నమైంది. మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని


2లో...

# చెరువులు కబ్జా

- రాజకీయ అండదండలతో కబ్జాలు
- ప్రభుత్వ ఆశయానికి తూట్లు
- కన్నెత్తి చూడని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు

శాలిగౌరారం, జనవరి 10
ప్రభాతవార్త

చెరువులను పునరుద్దరించి భూగర్భ జలాలను సమృద్ధిగా పెంచాలనే ధృఢ సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకాన్ని అత్యంత పకడ్బందీగా అమలు చేస్తుండగా రెవెన్యూ అధికారులు మాత్రం కబ్జాకు గురవుతున్న చెరువులను రక్షించడంలో పూర్తిగా విఫలమయ్యారని పలువురు ఆరోపిస్తున్నారు. కబ్జాదారులు దర్జాగా చెరువు శిఖం భూములపై కన్నేసినా క్షేత్రస్థాయి అధికారులు పట్టించుకోకపోవడం పట్ల పలు

# ఫార్మా కంపెనీ అనుమతిని రద్దు చేయాలి

- పరిసర ప్రాంత గ్రామాల ప్రజాప్రతినిధుల ధర్నా
- నిర్మాణం ఆపకపోతే ప్రజలు తిరగబడతారని హెచ్చరిక


16లో...

# ఆలయాలకు పూర్వ వైభవం

## ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

16లో...


## దైవ దర్శనానికి వెళ్లి...
## తిరిగిరాని లోకానికి

**(మొదటి పేజీ తరువాయి..)**

సాయంత్రం వేములవాడ రాజరాజేశ్వరి ఆలయాన్ని దర్శించుకునేందుకు ఆల్టోకార్‌లో బయలుదేరి వెళ్లారు. మంగళవారం స్వామివారి దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణం సాగిస్తూ సిద్దిపేట జిల్లా జగదేవపురం మండలం మునిగడప సమీపంలో మల్లన్న గుడి దగ్గరలో ఉన్న కాలువలో ప్రమాదవశాత్తు పడిపోయింది. కారులో బొల్లు సమ్మయ్య అతని భార్య ప్రవంతి కూతురు భవ్యశ్రీ కుమారుడు లోకేష్‌తోపాటు బొమ్మలరామారం మండలం మల్యాల గ్రామానికి చెంది అత్తమామలు వెంకటేష్ రాజమణిలు ఉండగా ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా మామ వెంకటేష్‌కు తీవ్ర గాయాలు కాగా గజ్వేల్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృత్యువుతో పోరాటం చేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి చెందడంతో బీబీనగర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## 18 నుంచి కంటి వెలుగు

**(మొదటి పేజీ తరువాయి..)**

2018, ఆగస్టు 15న మెదక్ జిల్లా మలా క్కపూర్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రారంభించారు. ఐదు నెలల పాటు ఈ కార్యక్రమం కొనసాగింది. కంటి సమస్యలతో ఎంతో మంది బాధపడుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేసింది. తిరిగి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టింది. ప్రతి క్యాంపులో ఒక డాక్టర్‌తో పాటు నలుగురు సిబ్బందిని నియమిస్తున్నారు. అవసరమనుకుంటే సిబ్బందిని పెంచనున్నారు. గతంలో కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను కళ్లద్దాలను పంపిణీ చేశారు. రెండవ విడతలో కూడా అదే పద్దతిని కొనసాగించనున్నారు. మానవుల శరీరంలో కళ్లు ప్రధానమైన భాగం. కళ్లు బాగుంటేనే ప్రపంచాన్ని చూడగలం. లేని పక్షంలో అంధకారమే. కంటి చూపు మంచిగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. ఆకుకూరలు ఎక్కువగా తింటే కంటికి ప్రయోజనం కలుగుతుంది. గత కొంత కాలంగా చిన్న వయస్సు వారికి కూడా దృష్టిలోపాలు వస్తున్నాయి. ఆరోగ్యకరమైన ఆహారం, పౌష్టికాహారం తీసుకోకపోవడమే దృష్టిలోపాలకు కారణంగా చెప్పవచ్చు. అంతే కాకుండా మొబైల్స్, ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లను చిన్నా పెద్ద లేకుండా ప్రతి ఒక్కరు విరివిగా వినియోగిస్తున్నారు. గంటల తరబడి వారితో పనిచేస్తున్న కారణంగా దృష్టిలోపాలు వస్తున్నాయని పేర్కొంటున్నారు. ఎంతో మంది పేదలు దృష్టిలోపం ఉన్నప్పటికీ ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి చికిత్సలు చేయించుకోలేక ఆర్థిక పరిస్థితులు అనుకూలించక కాలం వెళ్లదీస్తున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమం దృష్ట్యా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. ఈ మేరకు నిధులు కూడా కేటాయించింది. రెండవ విడతలో అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు కూడా చేయించనున్నారు. పరీక్షల అనంతరం కంటి ఆపరేషన్లు అవసరమైన వారిని గుర్తించి ఆపరేషన్లు చేయించనున్నారు. పేదలు ఎంతో మంది ఆపరేషన్లు చేయించుకునే ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. రాష్ట్ర స్థాయిలో మంత్రి హరీష్‌రావు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ రెండవ విడత కార్యక్రమ విజయవంతానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు.



## చెరువులు కబ్జా

**(మొదటి పేజీ తరువాయి..)**

అనుమానాలకు తావిస్తోంది. రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా వాటిని భూస్వాములు పట్టించుకోవడం లేదు. మండలంలోని ఆయా గ్రామాలతో పాటు ఇటుకలపహాడ్ గ్రామంలోని ఈదుల చెరువు కబ్జాకు గురైంది. దాంతో చెరువు విస్తీర్ణం తగ్గిపోయింది. రెవిన్యూ రికార్డుల ప్రకారం 31 సర్వే నెంబర్‌లోని చెరువు శిఖం 51 ఎకరాల 39 కుంటలు ఉండగా అందులో దాదాపు 20 ఎకరాలు వరకు కబ్జాకు గురైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ చెరువు కింద దాదాపు 108 ఎకరాల ఆయకట్టు విస్తీర్ణం సాగవుతుండగా కబ్జాకు గురి కావడంతో ప్రతి ఏటా సాగు విస్తీర్ణం తగ్గిపోతుందని రైతులు వాపోతున్నారు. మండలంలో ఆక్రమణలకు గురవుతున్న చెరువులు, ప్రభుత్వ భూముల విషయంలో మండల రెవిన్యూ అధికారుల ప్రమేయం ఉందన్న ప్రచారం జోరుగా సాగుతుంది. మిషన్ కాకతీయతో చెరువులు వినియోగంలోకి రావడం మాట పక్కన పెడితే ఊరు చెరువుల విషయంలో మాత్రం నాయకుల తీరు రైతులకు శాపంగా మారుతోంది. వీరి నిర్వాకంతో ప్రస్తుతం చెరువు కబ్జా అవుతుందని నాయకులు, అధికారులు కబ్జాదారులతో కుమ్మక్కై పట్టించుకోకపోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. మండల తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ కనీస చర్యలు చేపట్టకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు విచారణ జరిపి కబ్జాకు గురవుతున్న చెరువులు కాపాడాలని స్థానిక రైతులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**సర్వే చేసేందుకు తీర్మానం చేస్తాం: అల్లి, సైదులు, సర్పంచ్, ఇటుకలపహాడ్**



కబ్జాకు గురైన ఈదుల చెరువును సర్వే చేసేందుకు గ్రామ సభలో తీర్మానం చేస్తాం. చెరువు శిఖం భూమి 51 ఎకరం పైబడి ఉంది. 25 ఎకరాల వరకు కబ్జాకు గురైనట్లు తెలుస్తుంది. రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరుగుతుంది.

# సీఎం బహిరంగ సభకు భారీ పోలీస్ బందోబస్తు

**ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్**

**ఈ నెల 18న సీఎం చేతుల మీదుగా నూతన కలెక్టరేట్ ప్రారంభం**



*ఖమ్మం, జనవరి 10, ప్రభాతవార్త :*

ఈ నెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఖమ్మం జిల్లా కేంద్రంలో పర్యటించనున్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పార్కింగ్ అంతరాయం కాకుండా భారీ ఎత్తున పోలీస్ బందోబస్తు ఏర్పాట్లకు సిద్దం కావాలని పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. రఘునాథపాలెం మండలం వి వెంకటాయపాలెం వద్ద నిర్మించిన నూతన సమీకృత కార్యాలయాల భవన సముదాయాన్ని (కలెక్టరేట్) ప్రారంభోత్సవం అనంతరం జరిగే భారీ బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రితో సహా పలువురు జాతీయ, రాష్ట్ర వీవీఐపీలు హాజరుకానున్న నేపథ్యంలో భద్రత ఏర్పాట్లను పరిశీలించేందుకు మంగళవారం నూతన సమీకృత కార్యాలయాల భవన సముదాయాన్ని (కలెక్టరేట్) పోలీస్ కమిషనర్ సందర్శించారు. కలెక్టరేట్ పరిసరాలను పరిశీలించారు. హెలిప్యాడ్ స్థలం, బహిరంగ సభ వేదిక, పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించి బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ సుభాష్‌చంద్రబోస్, అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, ఏసీపీలు భస్వారెడ్డి, ప్రసన్నకుమార్, వెంకటేష్, రెహమాన్, రవి, మంత్రి పీఏ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**(మొదటి పేజీ తరువాయి..)**

నదుమ అర్చకులు శాస్త్రోక్తంగానిర్వహి ంచారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మఠ ం పల్లిరావు, కార్యనిర్వ హణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంఖుస్థాపన

నాంపల్లి, జనవరి 10 ప్రభాతవార్త

మండలంలోని పల ు గ్రామాల్లో మంగళవారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మంగళవారం పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. మండలంలోని గానుగుపల్లి గ్రామంలో రూ. 30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, ఓపెన్ జిమ్‌ను ప్రారంభించారు. మహ్మదాపురంలో రూ. 30 లక్షలు, గట్ల మల్లేపల్లిలో రూ. 30 లక్షలు, తుమ్మలపల్లి గ్రామంలో రూ. 45 లక్షలు, ఫకీర్‌పూర్ గ్రామంలో రూ. 25 లక్షలు, మేళ్లవాయి గ్రామంలో రూ. 40 లక్షలు, కేతేపల్లి గ్రామంలో రూ. 30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. అదే విధంగా కేతేపల్లి, ఫకీర్‌పూర్ గ్రామాల్లో పంచాయితీ భవనాలకు రూ. లక్షల నిధులతో నిర్మాణ కార్యక్రమాలకు ఆయన శంఖుస్థాపన చేశారు. మేళ్లవాయి గ్రామంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఏదుదొడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి, జడ్పీటీసి ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, మండల రైతుబంధు సమితి కన్వీనర్ ఏదుదొడ్ల రవీందర్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, ఇట్టం వెంకటరెడ్డి, శీలం జగన్‌మోహన్‌రెడ్డి, పానుగంటి వెంకన్నగౌడ్, గుమ్మడపు నర్సింహారావు, కోరె యాదయ్య, మునగాల సుధాకర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామశాఖ అధ్యక్షుడు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- అధికారులతో సమీక్షించిన కలెక్టర్, విప్, ఎమ్మెల్యే**

*కొత్తగూడెం, జనవరి 10 - ప్రభాతవార్త:*



సీఎం కేసీఆర్ పర్యటనకు సంబంధించి తగిన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ భవనాన్ని పరిశీలించి అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ అనుదీప్, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావులతో కలిసి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఎం పర్యటనకు ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని కోరారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. సుమారు 32 శాఖల అధికారులు ఒకే కార్యాలయంలో పరిపాలన ప్రారంభించినందున ప్రజలకు సేవలు సులభతరం కానున్నాయన్నారు. అన్ని సమస్యలకు పరిష్కారాలకు కలెక్టర్ కార్యాలయం వేదికగా మారనుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, ఎస్పీ వినీత్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యాలయాన్ని సందర్శించిన విప్

*కొత్తగూడెం, జనవరి 10 - ప్రభాతవార్త:*



సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఈ నెల 12వ తేదీన బీఆర్ఎస్ పార్టీ కార్యాల యాన్ని ప్రారంభించనున్నందున తగిన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న చిన్న చిన్న పనులను పరిశీలించారు. వెంటనే వాటిని పూర్తి చేయాలని, గురువారం సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి ఎలాంటి అడ్డు లేకుండా చూడాలన్నారు. అనంతరం భద్రత, ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ వినీత్‌తో మాట్లాడారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంపికను పారదర్శకంగా నిర్వహించాలి



**తుర్కపల్లి ప్రభాతవార్త:**
తుర్కపల్లి మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా ఉండాలని లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జెయం ఫంక్షన్ హాల్‌లో లబ్ధిదారుల ఎంపిక కోసం రెండవ గ్రామసభను నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్మించిన 40 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం మొత్తం 176 దరఖాస్తులు వచ్చాయి. గతంలో మొదటి గ్రామసభలు నిర్వహించి అర్హత కలిగిన అర్జీలను పరిశీలించి నిరుపేద కుటుంబాలను 37 మంది అర్హులను అధికారులు ఎంపిక చేసిన చేశారు. ఇందులో ఏవైనా అవకతవకలు ఉన్నచో అట్టి వాటిపై ఫిర్యాదు చేయవలసిందిగా అధికారులు కోరారు. ఇట్టి విషయమై పునర ఆలోచన చేసి రెండవ గ్రామసభ నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు అనుసారంగా అర్హులతో తుదిగా రూపొందించిన లబ్ధిదారుల జాబితాను అనుసరించి నిబంధనల ప్రకారం రిజర్వేషన్ల వారీగా ఇళ్లను 27 మందిని అర్హులుగా గుర్తించినట్లు రెండవ గ్రామసభలో అధికారులు తెలిపారు. మొదటి గ్రామసభలో 37 మందిని అర్హులుగా తేల్చి రెండవ గ్రామసభలో అధికారులు తెలిపారు. మొదటి గ్రామ సభలో 27 మందిని అర్హులని తేల్చడం పట్ల లబ్ధిదారులు ఆందోళనకు చేపట్టి ఫంక్షన్ హాల్‌లో ధర్నాకు దిగారు ఆందోళనకారులతో రాఘవేందర్‌గౌడ్, పోలీస్ సిబ్బంది మాట్లాడి సముదాయించారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. అర్హులను కాకుండా రాజకీయా ఒత్తడితో పార్టీ సంబంధించిన వ్యక్తులకే డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని పేదలకు అన్యాయం చేస్తున్నారని బిజెపి నాయకులు అర్జీదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల స్పెషల్ ఆఫీసర్ జి.శ్యాంసుందర్ మాట్లాడుతూ.. డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించామని నిరుపేద కుటుంబాలైన 27 మందిని గుర్తించినట్లు తెలిపారు. గతంలో మొదటి గ్రామ సభలో 37 మందిని ఎంపిక చేసి కలెక్టర్ ఆఫీస్‌కు పంపినట్లు అందులో పదిమందికి గతంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరి అయినట్లు నిర్ధారణ కావడంతో ఆ పదిమందిని రెండో జాబితాలో తొలగించినట్లు తెలిపారు. రెండవ గ్రామసభ నివేదికను పై అధికారులకు అందజేస్తామని తెలిపారు. ఎలాంటి రాజకీయా ఒత్తిడ్లు లేకుండా మూడు సార్లు సమగ్ర సర్వే నిర్వహించి లబ్ధిదారుల ఎంపికను చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్, ఎంపీటీసీ బోరెడ్డి వనజ హనుమంతరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శైలజ, వార్డు సభ్యులు సోమోల వెంకటేశం, ఆకుల సతీష్‌కుమార్, కోట విజయ్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ, బిజెపి అధికార ప్రతినిధి దొంకన రాజు, గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆలిండియా మహాసభలను జయప్రదం చేయండి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



జనవరి 18వ తేదీ నుండి 22 తేదీ వరకు బెంగళూరులో జరుగుతున్న సిఐటియు 17వ ఆలిండియా మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం సిఐటియు ఆలిండియా కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా తుర్కపల్లి మండల కేంద్రంలో భవన నిర్మాణ, ట్రాన్స్ పోర్ట్ రంగాల ఆధ్వర్యంలో సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన కల్లూరి మల్లేశం మాట్లాడుతూ.. 1970లో ఆవిర్భావించిన సిఐటియు నిరంతరం కార్మికుల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తుందని అనేక విజయాలు సాధించిందని తెలియజేశారు. భవన నిర్మాణ సంఘం జెండాను మండల అధ్యక్షులు కొలను శ్రీనివాస్, ట్రాన్స్ పోర్ట్ యూనియన్ జెండాను గుండెబోయిన బలరాంలు సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం, రైతు సంఘం మండల అధ్యక్షులు కొక్కొండ లింగయ్య, మహిళ సంఘం అధ్యక్షులు ఆవుల కళమ్మ, సిఐటియు నాయకులు గద్దమీది నరసింహ బొల్లారం యాదగిరి, కొక్కొండ బాలనర్సయ్య, తలారి యాదగిరి, బర్ల కృష్ణ, కసరబోయిన గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# హాత్ సే హాత్ జోడో మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దానవత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో పాదయాత్రపై ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 26 నుంచి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టే హాత్ సే హాత్ జోడో పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో జిల్లాలోని అన్ని గ్రామాలు, వార్డుల్లో హాత్ సే హాత్ జోడో పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పాదయాత్రలో ఇంటింటికీ వెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాలకు జరిగిన లబ్ధి గురించి వివరించి, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు ప్రజల మద్దతు కూడగట్టాలన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించి, రాష్ట్రంలో ధరణి పోర్టల్ ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి సాధనకై కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్‌నాయక్, ఎంపీటీసీలు శ్రీనివాస్‌యాదవ్, మోహన్‌బాబు, వనజ హన్మంత్‌రెడ్డి, ప్రతిభ రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి, చాడ భాస్కర్‌రెడ్డి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శులు వెంకటేష్, పవన్, మండల బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు పట్టు, ఎస్సీ సెల్ అధ్యక్షులు రఘు, టౌన్ అధ్యక్షులు సోమల వెంకటేష్, ఎన్ఎస్‌యూఐ కార్యదర్శి నిఖిల్‌గౌడ్, మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి వినోద్‌నాయక్, మండల నాయకులు సురేష్, సురేందర్, వార్డు సభ్యులు ఆకుల సతీష్, నరేష్, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# వెయిట్ లిఫ్టింగ్‌లో నల్లగొండవాసుల రికార్డు

**నల్లగొండఅర్బన్, 10జనవరి,ప్రభాతవార్త:**



అతి చిన్నవయసులో నల్లగొండ మాన్యం చెల్కకు చెందిన మహ్మద్ రయాన్ ఖాన్ వరల్డ్‌వైడ్ డెడ్‌లిస్టులో 145కిలోల వెయిట్ ఎత్తి వరల్డ్‌వైడ రికార్డు సాధించారు. అదేవిదంగా తన సోదరుడు మహ్మద్ అరీష్‌ఖాన్ ఇండియన్ వైడ్ డెడ్ లిస్టులో 145కెజిలవెయిట్ ఎత్తి ఇండియన్ రికార్డు సాధించారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుబ్బాక నరసింహారెడ్డి చేతులమీదుగా నల్లగొండ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఇరువురికి సన్మాన కార్యక్రమం నిర్వహించ నున్నట్లు క్యాంపు కార్యాలయం నుండి ప్రకటన వెలువడింది.కాగా మంగళ వారం వెయిట్‌లిఫ్టింగ్ క్రీడాకారులను పట్టణవాసులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎండి జహంగీర్, అజ్మితుల్లా, రహమతుల్లా, విజయ్ ,సమీ, ఫిరోజ్, మహ్మద్ తదితరులు ఉన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి

**పెన్‌పహాడ్, జనవరి 10, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత చేపట్టే కంటి వెలుగు పథకాన్ని విజయ వంతం చేయాలని పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం జనవరి 18 నుండి జూన 30 వరకు 100 రోజులు నిర్వహించే మండల స్థాయి కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించగా పాల్గొని మాట్లాడారు. కంటి సమస్యతో బాధపడుతున్న వారిని ప్రతి గ్రామంలో గుర్తించి అట్టి వారిని కంటి వెలుగు పరీక్ష కేంద్రాలలో జరిగే కంటి వెలుగు క్యాంపులకు తీసుకొని వెళ్లి కంటి పరీక్షలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నరేష్, పిహెచ్‌సీ డాక్టర్ స్రవంతి, మండలంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బంకట్ లాల్ మృతి బాధాకరం

## ... ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**చందంపేట,10జనవరి,ప్రభాతవార్త:**
మండలంలోని యల్మల మంద గ్రామపంచాయితీ పరిధిలోని దేవరచెర్ల తండాకు చెందిన మాజీ ఎంపిటిసి హేంలాల్ నాయక్ తండ్రి కేతావత్ బంకట్‌లాల్ మృతి బాధాకరమని దేవరకొండ శాసన సభ్యులు ,నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పాశర్ట అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం దేవరచెర్ల గ్రామంలో ఎమ్మెల్యే బంకట్‌లాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కేతావత్ శంకర్ నాయక్, నెహ్రూ, వంకునవత్ బిక్కు, వాడిత్య బాలు, కేతావత్ రవీందర్, రవి, వంకునవత్ నాగు, బొడ్డుపల్లి కృష్ణ,తదితరులు ఉన్నారు.

# కొలత తగ్గిందా కొరడాయే

## .... లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్

**తిప్పర్తి,10జనవరి, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో మంగళవారం తూనికలు కొలతల శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ప్రజలు మోసపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తక్కువ తూకం వేస్తూ వస్తువులపై ముద్రించిన ధరలకు మించి విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తిప్పర్తిలో కిరాణం ,హార్డ్‌వేర్,ఎలక్ట్రికల్ తదితర షాపులలో లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తమ సిబ్బంది వెంకటేశ్వర్లు సైదులుతో కలిసి పాల షాపులలో తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు అనుమానం వస్తే తమకు ఫిర్యాదు చేయాలని ,శాఖా పరంగా చర్యలు తీసుకుంటామన్నారు.వ్యాపారస్తులు ప్రతి సంవత్సరం కాంటాక్స్ తూకాలపై ముద్రలు వేయించుకోవాలని తెలిపారు.



# కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: ఎంపిపి

*కోదాడ రూరల్, జనవరి 10 ప్రభాతవార్త*

ఈ నెల 18 నుండి నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిపి చింతా కవితా రాధారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలకు, విఆర్ఎలు, ఆర్‌పిలు, ఐకెపి సిబ్బందికి కంటి వెలుగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజలందరికీ కంటి పరీక్షలు నిర వ్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలని కోరారు. అంధత్వ రహిత సమాజ సా ్థపన ప్రతి ఒక్కరూ తమ వంతుగా కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం కంటి వెలుగు ప్రత్యేక




అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌శర్మ, ఎంపీవో పాండురంగన్న, ఆరోగ్య అధికారులు, సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులంతా ఈ శ్రమ్ కార్డును తీసుకోవాలి

*కోదాడ టౌన్, జనవరి 10 ప్రభాతవార్త*

కార్మికులంతా ఈ శ్రమ్ కార్డులను పొందాలని, ముఖ్యంగా వీధి వ్యాపారస్తులు ఈ కార్డులను పొందాలని జిల్లా కార్మికశాఖ అధికారి కె. మంజుల తెలిపారు. మంగళవారం ది కోదాడ ప్రైవేట్ విద్యుత్ వర్కర్స్ యూనియన్ భవనం నందు ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేసిన ఈ శ్రమ్ అవగాహన సమావేశానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ప్రతి కార్మికుడు ఈ శ్రమ్ కార్డును తీసుకోవాలని, దాని వలన జరిగే ఉపయోగాలను కార్మికులకు వివరించారు. ప్రతి కార్మికుడు బిఓసి కార్డు తీసుకుని దాని వలన సమకూరే ప్రయోజనాలను పొందాలన్నారు. కార్మికులకు ఈ శ్రమ్ అనేది కేంద్ర ప్రభుత్వం, బిఓసి కార్మికులకు ఇచ్చేది రాష్ట్ర ప్రభుత్వమన్నారు. లేబర్ కార్డులు చేయిస్తామని మాయమాటలు చెప్పే దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఈ శ్రమ్, లేబర్ కార్డులపై ఏవైనా అభ్యంతరాలుంటే నేరుగా లేబర్ కార్యాలయాన్ని



సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల రాజేశ్వర్‌రావు, యూనియన్ అధ్యక్షులు పెద్ది శేషగిరిరావు, ప్రధాన కార్యదర్శి చకిలం వెంకటేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్‌కె అబ్దుల్, ప్రచార కార్యదర్శి షేక్ నాగుల్‌మీరా, కోశాధికారి మల్లెం సూర్యప్రకాష్, చారి తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

*కోదాడ టౌన్, జనవరి 10 ప్రభాతవార్త*



ఆంజనేయస్వామి అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని బ్రహ్మంగారి దేవాలయంలో శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక సేవలో ఉండడంతో నైతిక విలువలతో పాటు సమాజ శ్రేయస్సు పెరుగుతుందన్నారు. అన్నదానాలు చేయడ ం పుణ్యకార్యమన్నారు. ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రజలందరూ దైవ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన కోరారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి మధుసూదన్, ప్రసాద్‌రెడ్డి, పందిరి రాజశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు అంజయ్య, హనుమంతు, చారి, సంపెట ఉపేందర్, బత్తుల ఉపేందర్, వంశీ, సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు నిర్వహణపై సమావేశం

*నడిగూడెం, జనవరి 10 ప్రభాతవార్త*

రెండవ విడత కంటి వెలుగు ఈ నెల 18న ప్రారంభం కానున్న నేపథ్యంలో నిర్వహణలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 11న సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, ఆశా వర ్కర్లు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. మండల వ్యాప్తంగా కంటి వెలుగు నిర్వహణకు తీసు కోవాల్సి న చర్యలను సమావేశంలో చర్చించనున్నందున హాజరై విజయ వంతం చేయాలని కోరారు.

# కబడ్డి పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించిన తెల్లబెల్లి విద్యార్థులు

*నడిగూడెం, జనవరి 10 ప్రభాతవార్త*



సూర్యాపేటలో జరిగిన జిల్లా స్థాయి అండర్ – 17 కబడ్డి పోటీలలో మండలంలోని తెల్లబెల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతిని గెల్చుకున్నారు. రూ. 15 వేల నగదు బహుమతితో పాటు షీల్డ్, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విజేతలను మంగళవారం ప్రధానోపాధ్యాయులు డాక్టర్ శరత్‌బాబు, సిహెచ్. భిక్షం, పీఈటీ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందించారు. మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

# బడి బయట విద్యార్థుల సర్వే

*మునగాల, జనవరి 10 ప్రభాతవార్త*

మండల కే ంద్రంలోని హరిజన కాలనీలో మంగళవారం బడి బయట విద్యార్థుల సమగ్ర సర్వే నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులను కలిసి సర్వే చేశారు. పనులకు పంపకుండా విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించాలని సిఆర్‌పిలు సూచించారు. ఈ నెల 18 వరకు సర్వే కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి. నాగరాణి, సిఆర్‌పి రాజేంద్రప్రసాద్, ఐఈఆర్‌పి ఆర్. కవిత, ఉపాధ్యాయుడు శ్రీకాంత్‌రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# నలంద బజారులో ముగ్గుల పోటీ

*కోదాడ టౌన్, జనవరి 10 ప్రభాతవార్త*



మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు నలంద బజారులో సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం ముగ్గుల పోటీ నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న బిజెపి జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ వంగవీటి శ్రీని వాసరావు ముగ్గుల పోటీలకు బహుమతులను ప్రటకించిన దాతలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కనగాల నారాయణ, నూనె సులోచన, కనగాల వెంక ట్రామయ్య, మునగాల శ్రీనివాస్, బ్రాహ్మండ్లపల్లి పవన్‌కుమార్, ఉడతా విశ్వనాథం, సట్టు రంజిత్ కుమార్, చు ందూరి నాగమల్లేశ్వరరావు, రౌతు కళ్యాణ్, అంబటి సుధాకర్ రెడ్డి, చల్లా వినాయకరావు, గడ్డ ం మహేశ్వరి, దేవనూరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు.

# మానవత్వం చాటిన కోదాడ ఫోటో వీడియోగ్రాఫర్స్

*కోదాడ రూరల్, జనవరి 10 ప్రభాతవార్త*



కోదాడ ఫోటోగ్రాఫర్ల యూనియన్ ఐక్యతను చాటుకుంది. ఫోటోగ్రాఫర్లు తమ తోటి ఫోటోగ్రాఫర్‌కు సహాయం అందించిన తీరు అభినందనీయం. వివరాల్లోకి వెళ్తే మండలంలోని దొరకుంట గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ పాశం రవి అనారోగ్య పరిస్థితుల కారణంగా గత కొద్ది రోజుల క్రితం మృతి చెందడంతో వారి కుటుంబానికి ఏదో ఒక రూపంలో సహాయం చేయాలని కోదాడ ఫోటో వీడియోగ్రాఫర్స్ అందరూ కలిసి రూ.1.50 లక్షలు మంగళవారం బాదిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు ఉన్నారు.

# ఫైలేరియా వ్యాధి నివారణకు దోమల వ్యాప్తిని అరికట్టాలి

*మునగాల, జనవరి 10 ప్రభాతవార్త*



బోద వ్యాధికారక మైక్రో ఫైలేరియా క్రిములను గుర్తించేందుకు మాధవరంలో మంగళవారం రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ నిరంజన్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. 40 మంది వైద్య సిబ్బంది 500 మంది ప్రజల నుండి రక్త నమూనాలను సేకరించినట్లు వైద్యాధికారి వైష్ణవి తెలిపారు. వీటిని పరిశీలన నిమిత్తం పంపినట్లు తెలిపారు. రాత్రి పూట బోద వ్యాధి. గ్రస్తుల సమీప ఇండ్ల చుట్టూ ప్రత్యేక నమూనాలు సేకరించామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి శ్యాం సుందర్‌రెడ్డి, జిల్లా ఉప మలేరియా అధికారి షాబుద్దీన్, సబ్ యూనిట్ ఆఫీసర్ అంజయ్య, సూపర్‌వైజర్లు వినోద, శ్రీనివాస్, ల్యాబ్ టెకీ ్నషియన్లు రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ లింగం రామకృష్ణ, లింగయ్య, మధుకర్, సురేష్, ఎఎన్‌ఎంలు శాంతమ్మ, లలిత, పద్మ, నర్స మ్మ, నాగమణి, సుచరిత, ఆశా వర్కర్లు, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## భాదిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నాంపల్లి, జనవరి 10 ప్రభాతవార్త



మండలానికి చెందిన కాంసెట్టి వెంకటయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందదడంతో విషయాన్ని తెలుసుకున్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మంగళవారం భాదిత కుటుంబాన్ని పరామర్శించారు. వెంకటయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉండడంతో కుటుంబ ఆర్ధిక పరిస్థితిని అడిగి తెలుకుని ఆయన ఒక్కొక్కరికి రూ. 2 లక్షలు ఆర్ధిక సహాయం అంద జేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి రాజు(సంజీవరెడ్డి), కత్తి రవీందర్‌రెడ్డి, ఏరెడ్ల శ్రీనివాస రెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లు డ్రైవర్లు, దిన కూలీలకు వేతనాలు పెంచాలి

హుజూర్‌నగర్ జనవరి 10 ప్రభాతవార్త



పట్టణంలోని రైస్ మిల్లులలో పని చేసే డ్రైవర్లు, రోజువారీ పని చేసే కూలీలు, కార్మికుల నెలవారీ వేతనాలు, రోజువారీ కూలీ పెంచాలని మిల్లర్స్ అసోసియేషన్ స్పందించాలని టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోశపతి కోరారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ వ్యక్షులు పొలిశెటి ట లక్ష్మినర్సింహారావుకు రైస్ మిల్లు డ్రైవర్స్, దిన కూలీల కోరికలకై డిమాండ్ నోటీస్ రెండవది ఇచ్చిన అనంతరం రోశపతి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడి వంటగ్యాస్ ధర రోజుకు ఒకసారి పెంచుతూ, మంచినూనె, కందిపప్పు, నిత్యావసరాలు విపరీతంగాపెంచుతున్నా వాటిపై ప్రభుత్వాలు అదుపు చేయలేని పరిస్థితిలో ఉంది. తక్షణమే కార్మికుల వేతనాలు పెంచడం వలన వచ్చే పండగలకు అప్పు చేయకుండా కార్మికులు పండగ చేసుకుంటారన్నారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్ స అసోసియేషన్ అధ్యక్షులు పొలిశెట్టి లక్ష్మినర్సింహారావు స్పందించి సంక్రాంతి పండగ అనంతరం కార్మికులతోజాయి ంట్ చర్చలు జరిపి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచా ్చరు. ఈ కార్యక్రమంలో రైస్‌మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు అంకం కోటేశ్వరరావు, కార్యదర్శి లాలయ ్య, రామయ ్య, దిన కూలీల అధ్యక్షురాలు సామాల కోటమ్మ, ఎస్‌కె.మున్నీ, మంగమ్మ, స్వరూప, బుజ్జి, పద్మ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భవిత దివ్యాంగుల కేంద్రం క్యాలెండర్ ఆవిష్కరణ

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 10 ప్రభాతవార్త



పట్టణంలోని భవిత దివ్యాంగులకేంద్రం నందు చిన్నారులతో కూడిన కా ్యలెండర్‌ను ఆరోగ్యమే మహాభాగ్యం ట్రస్ట్‌వారు చేయించారు. జడ్‌ఎ హెచ్‌ఎస్ ఎన్‌ఎస్‌పి కా ్యంప్ హెచ్‌ఎం రాధాదుర్గ చేతుల మీదుగా ఆవిష్కరించనైనది. దనంతరం కేంద్రంకు ట్రస్ట్‌వారు వెయింగ్ మిషన్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్‌ఎం వారిని అభినందించడమైంది. ఈ కార ్యక్రమంలో పిఎస్ హెచ్‌ఎం యతిపతిరావు, చైర్మన్ శీలం వెంకీ, సభ్యులు శ్రీను, జియోథెరపిస్ట్ మీరా, ఐఈఆర్‌పి శ్రీనివాస్, సిఆర్‌పి సైదులు, ఎంఐఎస్ సమీనా, ఆయా నాగమణి, భవితకేంద్రం చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ మహాసభ కాలమానిని ఆవిష్కరణ

చిట్యాల రూరల్, జనవరి 10 ప్రభాతవార్త

తెలంగాణ ముదిరాజ్ మహాసభ చిట్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 ఆంగ్ల నూతన సంవత్సర కాలమానిని మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నార్కెట్‌పల్లిలోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న మత్స్యకార్మిక సహకార సంఘం భవనాలకు నిధులు మంజూరు చేయాలని కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే భవనాల పెండింగ్ పనులకు నిధులను మంజూరు చేశారు. నిధులు మంజూరు చేయడం పట్ల సంఘం సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పరబోయిన స్వామి ముదిరాజ్, జిల్లా కార్యదర్శి నూతి వెంకటేశం, మండల అధ్యక్షుడు బుంగపట్ల తిమ్మయ్య, కార్యదర్శి గుడిసె యాదయ్య, నాయకులు కోగూరి సత్యం, బుట్టి వెంకటేశం, వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్షులు అన్నెబోయిన రమేష్, నీలం లింగస్వామి, యెలుగు చంద్రశేఖర్,



భైరబోయిన భిక్షం, సంఘం నాయకులు మామిళ్ల శంకరయ్య, గుండెబోయిన నర్సింహ, ఉప్పరబోయిన స్వామి, మామిళ్ల సుధాకర్, మోర సత్తయ్య, అన్నెబోయిన వెంకటేశం, యేట వెంకటేశం, దొంతరబోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణంపై డిఎల్‌పీవోకు ఫిర్యాధు

కోదాడ రూరల్, జనవరి 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిమిర్యాల క్రాస్‌రోడ్డు నుండి 65వ నెంబర్ జాతీయ రహదారి పక్కన గల మూన్‌స్టార్ ఫుడ్ ప్లాజా నిర్వహిస్తున్న నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని డిఎల్‌పీవో శ్రీరాములుకు ఫిర్యాధు చేసినట్లు సామాజిక కార్యకర్త గువ్వల సంగీతరావు మంగళవార ం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూన్‌స్టార్ ఫుడ్ ప్లాజా అక్రమ కట్టడాలతో నిర్మించి వారి వ్యాపారం కొనసాగిస్తున్నారని, దానికి సంబంధిత సంబంధిత గ్రామపంచాయితీలో ఎలాంటి అనుమతులు తీసుకోలేదని సంబంధిత అధికారులకు, కలెక్టర్‌కు ఫిర్యాధు చేసినట్లు




తెలిపారు. అధికారులు సంబంధిత ఫుడ్ ప్లాజాపై తగు చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.

## హాత్ సే హాత్ జోడో అభియాన్ సన్నాహక సమావేశం

అనంతగిరి, జనవరి 10 ప్రభాతవార్త



ఏఐసీసీ జాతీయ స్థాయి పోరాటాల ప్రణాళిక కమిటీ సభ్యులు, ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని కొండపల్లి వాసు నివాసంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమంపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునుగుల గోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామా, సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బాబునాయక్, నెల్లూరి వినయ్, వీరబాబు, మొక్క కాశీ, కనకాల వీరయ్య, రామకోటయ్య, బోడెపూడి సత్యనారాయణ, కంటు వేణు, హాటియానాయక్, అంతయ్య, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం

చిట్యాల రూరల్, జనవరి 10 ప్రభాతవార్త



మండల పరిధిలోని చిన్నకాపర్తి గ్రామంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఇటీవల రూ. 10 లక్షలు మంజూరు చేశారు. నిధులను మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆ గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, వెలిమినేడు సింగిల్‌విండో చైర్మన్ రుద్రారపు భిక్షపతి, వార్డు సభ్యులు హెచ్చు స్వామి, గ్రామశాఖ అధ్యక్షుడు పెర్క సైదులు, నాయకులు రూపని భిక్షం, ఈరమళ్ల దయాకర్‌లు ఎమ్మెల్యేను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా నియామకం

నిడమనూరు, జనవరి 10 ప్రభాతవార్త



బీసీ సంక్షేమ సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా మండలం లోని శాఖాపురం గ్రామానికి చెందిన నల్లగంతుల యాదగిరిని నియ మిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ బీసీలను ఐక్యం చేసి రాజ్యాధికారం చేపట్టేందుకు తన వంతు ఉద్యమాన్ని నిర్వహిస్తానని, బీసీల హక్కులకై నిరంతరం ఉద్యమిస్తానని ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన బీసీ యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులు యాదవ్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు అన్నెబోయిన కొండల్ ముదిరాజ్ తదితర నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కేజిన్నర గంజాయి పట్టివేత

నడిగూడెం, జనవరి 10 ప్రభాతవార్త

అక్రమంగా తరలిస్తున్న కెజిన్నర గంజాయిని వాహనాల తనిఖీల్లో భాగంగా నడిగూడెం పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. ఎస్ఐ ఎం. ఏడుకొండలు కథనం ప్రకారం సంఘటన పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన విజయ్‌కుమార్, బంగారు రాజులు హైద్రాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తూ గంజాయి తాగే అలవాటు ఉంది. మూడు నెలలకొకసారి వైజాగ్ నుండి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముతుంటారు. ఈ క్రమంలో కెజిన్నర గంజాయిని అక్రమంగా తరలిస్తుండగా వాహనాల తనిఖీలు చేస్తున్న నేపధ్యంలో పట్టుబడి చేసినట్లు ఆయన తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# మిషన్ భగగీరథతో ఇంటింటికి సురక్షిత త్రాగునీరు

### ....మిషన్‌భగీరథ పథకం దేశానికే ఆదర్శం

### ..... ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



*కొండమల్లేపల్లి,10జనవరి,ప్రభాతవార్త:*
మిసన్ భగీరథ ద్వారా అన్ని గ్రామాలకు సురక్షిత త్రాగునీటిని అందించడం జరుగుతుందని దేవరకొండ ఎమ్మెల్యే,నల్లగొండజిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.మంగళవారం నేరెడుగొమ్ము మండలం పేర్వాల గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మిస్తున్న మిషన్ భగీరథ ట్యాంకు పనులకు , రెఖ్యాతండాలో నిర్మించిన మిషన్ భగీరథ ట్యాంకును ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిషన్‌భగీరథ పథకం దేశానికే ఆదర్శం అని అన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని చేపట్టిందని ,భవిష్యత్తులో త్రాగునీటి ఇక్కట్లు లేకుండా సిఎం కెసిఆర్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పేర్వాల గ్రామంలో రూ.12.60లక్షలతో నిర్మించిన స్మశాన వాటికను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బానావత్ పద్మహన్మ నాయక్, జెడ్‌పిటిసి కేతావత్ బాలు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లోకసాని తిరుపతయ్య, వైస్ ఎంపిపి ఆరేకంటి రాములు, మాజి పిఏసిఎస్ చైర్మన్ బైరెడ్డి కొండల్‌రెడ్డి, ఎంపిటిసిలు సరోజ సంతోష్, వాంకునవత్ బిక్కు, సర్పంచులు ఎస్‌కె.ఖతీజబషీర్, కేతావత్ సీతారాం, మండల ప్రధాన కార్యదర్శి కేతావత్ రవీందర్, మాజి మార్కెట్ డైరెక్టర్ వాడిత్యయ బాలు, పల్స వెంకటయ్య, బొడ్డుపల్లి కృష్ణ, కుంభం నరేష్ గౌడ్, కేతావత్ చెన్న,దూడ బావోజి, భారత్ ముక్కమల్ల సాయన్న, వకూనవత్ నాగు నాయక్, చెన్నకేశవులు, రాజు, ఎంపిడివో ఝాన్సీలక్ష్మి బాయి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అంజయ్య, మాజి ఎంపిటిసి పేర్వాల వెంకటయ్య, సత్యనారాయణ, రామస్వామి, ఇస్తారు, అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్‌యుటిఎఫ్ 5వ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

*తిరుమలగిరి జనవరి 10 ప్రభాతవార్త*
తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ తిరుమలగిరి మండలశాఖ ఆధ్వర్యంలో టిఎస్ యుటిఎఫ్ రా ష్ట్ర 5వమహాసభల ఆహ్వాన పత్రికను, 2023 ఇంగ్లీష్ నూతన కా ్యలెండర్‌ను స్థానిక జడ్‌పిహెచ్ఎస్ తిరుమలగిరిలో ఆశాఖ అధ్యక్షుడు చల్లగుండ్ల సోమయ ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన ్న డిఏ బకాయిలు, పిఆర్‌సీ బకాయిలు విడుదల చేయాలని, సంక్రాంతి సెలవుల్లో ప్రమోషన్‌తో కూడిన బదిలీలు చేపట్టాలని, కెజివిబి, మోడల్‌స్కూల్ పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. ఈ



కార్య క్రమంలో టిఎస్‌యుటిఎఫ్ ప్రదాన కా ర్యదర్శి విఎల్ఎన్.చారు ్యలు, మండల ఉపాధ్యక్షులు వీరు నాయక్, వివోటి కన్వీనర్ కాటి వెంకన్న, మాజీ అధ్యక్షులు ఎల్లయ్య, మహిళ ఉపాధ్యక్షురాలు వి.రాజేశ్వరి, శ్రీనివాస్, వీరన్న, సిహెచ్.రవీందర్, అన్నపూర్ణ, రాజు, లక్ష్మినర ్సయ ్య, పుల్లయ్య, యాదగిరి, సత్యనారాయణ, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫీజ్ రియంబర్స్‌మెంటుకు ధరఖాస్తు చేసుకోవాలి

### ..... జిల్లా బిసి అభివృద్ధి అధికారి

*నల్లగొండ ప్రతినిధి,10జనవరి,ప్రభాతవార్త:*
తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ 2022 -23విద్యాసంవత్సరానికిగాను ఉపకారవేతనాలకోసం నల్లగొండలోని బిసి, ఈబిసి విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా బిసి అభివృద్ధి శాఖ అధికారి పుష్పలత ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 31 చివరి తేదీఅని, అర్హతను బట్టి పోస్టు మెట్రిక్ కోర్సులు చదువుతున్న రెన్యువల్, నూతన విద్యార్థులు తమ వివరాలను సంబందిత వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు.2022-23విద్యాసంవత్సరానికిగాను ఉపకారవేతనాలకోసం నల్లగొండలోని బిసి, ఈబిసి విద్యార్థులు 18626మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకున్నారని, ఇప్పటివరకు 4వేల మంది ధరఖాస్తు ఫారాలు బిసి వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయానికి ఆయా కళాశాలల యాజమాన్యాలు అందజేయడం జరిగిందని అన్నారు. ఇంకా 1426 ధరఖాస్తులు కళాశాల లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్నాయని, కావున విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఉపకారవేతనాలకోసం సంబందిత కళాశాల ప్రిన్సిపాల్ ద్వారా బిసి వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయానికి అందజేసేలా తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అదేవిదంగా 2017-18,2021-22 విద్యాసంవత్సరానికి సంబందించిన ఫీజ్ రియంబర్స్‌మెంట్ యుటిలైజేషన్ సర్టిఫికెట్‌లను సంబందిత కళాశాలల ప్రిన్సిపాల్స్ జల్లా బిసి అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని ఆమె పత్రికాముఖంగా కోరారు.

## మోడల్‌స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తులు

### - వేముల బాలరాజు

*తిరుమలగిరి జనవరి 10 ప్రభాతవార్త*
మున్సిపాల్టీకేంద్రంలోని అనంతారం మోడల్‌స్కూల్ 6వ తరగతిలో 100 సీట్లు, 7 నుండి 10వ తరగతి వరకు ఖాళీలకు విద్యార్థిని, విదా ్యర్ధులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని అనంతారం మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10 నుండి 15 వరకు దరఖాస్తు చేసుకోవాలని చెపా ్పరు. ఏప్రిల్ 16న పరీక్షలు ఉంటాయని, మే 15న ఫలితాలు ఉంటాయన్నారు. 24న సర్టిఫికెట్లు పరిశీలించి పాఠశాలలో చేర్చుకుంటామని తెలిపారు.

## దొడ్డ నర్సయ్య 24 వర్ధంతి సభను విజయవంతం చేయండి

*తిరుమలగిరి జనవరి 10 ప్రభాతవార్త*



తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, మాజీ శాసనసభ్యుడు దొడ్డా నర్సయ్య 24వ వర్ధంతిని విజయవంతం చేయాలని సిపిఐ రా ష్ట్ర కార్యవర ్గసభ్యులు గన్నా చంద్రశేఖర్ కోరారు. మంగళవారం తిరుమలగిరి మార్కెట్‌లో ఏరా ్పటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాయుధ పోరాట కాలంలో నల్లగొండ జిల్లాకు ఉద్యమ కమాండర్‌గా దొడ్డ నర్సయ్య నాయకత్వాన మొదటిదళం ఏరా ్పటైందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగపోరాటంలో 4,500 మంది అమరులయ్యారని వారి ఆశయాలు, ఉద్యమస్ఫూర్తిని కొనసాగించాలన్నారు. చిలుకూరులో దొడ్డ నర్సయ ్య 24వ వర్ధంతి సభను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇంఛార్జ్ వెల్లంల యాదగిరి, రైతుసంఘంజిల్లా గౌరవ అధ్యక్షులు మూలగుండ్ల లక్ష ్మయ్య, పాల్వాయి పున ్నయ ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

*నడిగూడెం, జనవరి 10 ప్రభాతవార్త*
ఈ నెల 17న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో యర్రయ్య తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

## విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

### ..... 2వరోజు కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*నకిరేకల్,10జనవరి,ప్రభాతవార్త:*



బాలబాలికలు క్రీడలపట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, విద్యార్థులు చదువుతో పాటు ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నికరేకల్ మినీ స్టేడియంలో చిరుమర్తి చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3రోజులపాటు జరిగే నియోజకవర్గస్థాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల కబడ్డీ క్రీడోత్సవాలలో భాగంగా 2వ రోజు పోటీలను మంగళ వారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ క్రీడాపోటీలలో ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని గెలుపుకు బాటలు వేసుకోవాలన్నారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపడానికి చిరుమర్తి చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్

*నకిరేకల్,10జనవరి,ప్రభాతవార్త:*



లయన్స్‌క్లబ్ ఆఫ్ నకిరేకల్ వారి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలోని శివాజి నగర్‌లో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించి 72మందికి బిపి, షుగర్ పరీక్షలు చేశారు. లయన్స్‌క్లబ్ ట్రస్ట్ భవనంలో పన్నాల సుగుణమ్మ జన్మదినం సందర్భంగా వారి కుమారుడు పన్నాల నరసింహారెడ్డి వృధ్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మారిడి చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వంటెపాక సోమేశ్,ట్రెజరర్ కందాల వెంకట్‌రెడ్డి, కందాల ప్రేమ్‌నాథ్‌రెడ్డి, యనాల రాంరెడ్డి, యన్నం శ్రీనివాస్ రెడ్డి, క్లబ్ ప్రాథమిక సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును విజయవంతం చేయాలి

### - ఎంపిపి

*తిరుమలగిరి జనవరి 10 ప్రభాతవార్త*




ఈ నెల 18 నుండి రా ష్ట్రప్రభుత్వం నిర్వహించే రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రతి ఒక ్కరు సహ కరించాలని ఎంపిపి నెమరుగొముల స్నేహలత అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కంటి వెలుగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంల పరిధిలోని ప్రజలందరికీ కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు అందిస్తామని చెప్పారు. ప్రభుత్వం నిర్వహించే కంటి వెలుగు కార ్య క్రమాన్ని దిగి ్వజయంగా పూర్తి చేయాలని ఆమె కోరారు. ఈకార ్య క్రమంలో మండల తహసిల్దార్ రమణారెడ్డి, మన్సిపల్ కమీషనర్ దండు శ్రీను, డాక్టర్ మల్లెల వందన, ఎంపివో మారయ ్య, సిహెచ్‌వో బిచ్చు నాయక్, కౌన్సిలర్ బత్తుల శ్రీను, ఎంపిడివో శ్రీను, సర ్పంచ్‌లు, కార్య దర్శులు ఐకెపి సిబ్బంది, ఆర్‌పిలు, ఆరోగ్యసిబ ్బంది పాల్గొన్నారు.

# రాజాపేటలో హాత్ సే హాత్ సన్నాహక సమావేశం

*రాజాపేట, జనవరి 10, ప్రభాతవార్త:*

రాజాపేట మండల కేంద్రంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు జనవరి 26 నుండి హాత్ సే హాత్ జోడో యాత్ర సన్నాహక సమావేశంలో పార్టీ పటిష్ట కొరకు ప్రతి ఒక్కరూ కంకణ బద్దలై రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు తెచ్చుకునే వరకు ప్రతి కార్యకర్త నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేయాల్సి ఒదిగా జోడ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేసుకుందామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం రాజాపేటలో మండల పార్టీ అద్యక్షులు నమిల మహేందర్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు పాల్గొని మాట్లాడారు. మండల పార్టీ అధ్యక్షులు మహేందర్‌గౌడ్, జిల్లా నాయకులు సిల్వేర్ బాలరాజుగౌడ్,



భూపతి యాదగిరి, సింగిల్ విండో డైరెక్టర్ కత్తుల అంజిరెడ్డి, దూది వెంకటాపురం ఎంపిటీసీ ఎర్రోళ్ల స్వరూప బాబు, యూత్ జిల్లా నాయకులు ఇంజ నరేష్, ఎస్సీ ఎస్టీ బీసీ మహిళా అధ్యక్షులు సుధాకర్, శ్రీకాంత్, అంబా బాయ్, రంగ ఆంజనేయులు, వీరయ్య, మోహన్ రెడ్డి, ఎమ్మ బీరప్ప, లక్ష్మక్క పల్లి సురేందర్‌రెడ్డి, అన్ని గ్రామాశాఖ అధ్యక్షులు శ్రీకాంత్, రేపాక తిరుపతి, బాల మల్లేష్, ఐరేని నవీన్‌కుమార్, నర్సింలు, ఎలికట్ట, శ్రీనివాస్, కాసుల బాను, ఎండీ అబ్దుల్, శ్రీరాములు ప్రశాంత్, రాజాపేట భాను, గోల్కొండ బిక్షపతి, మాజీ వార్డ్ మెంబర్ గోలన్న, నరసింహులు, స్వామి, భద్రయ్య, పుల్లి సత్తయ్య, జాల శ్రవణ్, రేణి కుంట సదానందం, జట్టసిద్దులు, చాంద్‌పాషా, షరీప్ అన్ని గ్రామశాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

*మోతె, జనవరి 10, ప్రభాతవార్త:*




ఈ నెల 13, 14 తేదీలలో హైదరాబాద్‌లో జరిగే 5వ టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర మహాసభలన విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ వీరారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఉర్లుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గోడ పత్రికను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర మహాసబలలో విద్యారంగ సమస్యల గురించి సీపీఎస్ రద్దు, ప్రమోషన్ల విధానంపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ రాష్ట్ర సభలకు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కేరళ రాష్ట్ర మాజీ ఆరోగ్య శాఖ మంత్రి కేకే శైలజ, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పాల్గొంటారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి దామల్లనరేందర్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుండి బదిలీలు లేవని వెంటనే పదోన్నతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో శేషగిరిరావు, సాయి శ్యామ్, డి. శ్రీనివాస్, నర్సయ్య, లక్ష్మీనారాయణ, స్వప్న, అరుణ, రమ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## ఎంపీపీ ముప్పాని ఆశ, జడ్పిటీసీ పి. పుల్లారావు

*మోతె, జనవరి 10, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత చేపట్టే కంటి వెలుగు పథకాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ ముప్పాని ఆశ, జడ్పిటీసీ పుల్లారావు అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం జనవరి 18 నుండి 30 జూన్ వరకు 100 రోజులు నిర్వహించే మండల స్థాయి కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించగా పాల్గొని మాట్లాడారు. కంటి సమస్యతో బాధపడుతున్న వారిని ప్రతి గ్రామంలో గుర్తించి అట్టి వారిని కంటి వెలుగు పరీక్ష కేంద్రాలలో జరిగే కంటి వెలుగు క్యాంపులకు తీసుకొని వెళ్లి కంటి పరీక్షలు చేయాలని



సూచించారు. తమ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణకు సంబంధించి షెడ్యూల్‌లో ఉన్న ప్రకారం ఆయా తేదీలలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్‌రెడ్డి, ఎంపీఓ హరి సింగ్, పిఎచ్‌సీ డాక్టర్ శివప్రసాద్, మండలంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం : పడాల శ్రీనివాస్

*ఆలేరుటౌన్, జనవరి 10, ప్రభాతవార్త:*



క్రీడలతో మానసిక ఉల్లాసం దేహదారుడ్యం కలుగుతుందని బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక గుండ్ల గూడెం గ్రామంలో బిడబ్ల్యూ న్యూస్ నిర్వహిస్తున్న సిఎస్ఐ గ్రౌండ్‌లో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంబోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి క్రీడ పోటీ నిర్వహణతో యువతలో నైపుణ్యంతో పటు మానసిక సమతుల్యం, పోటీ తత్వం ఐక్యమత్యం పెంపొంతుందని తెలిపారు. మొదటి తర్కుపల్లి ఆలేరు జట్లు మధ్యటాస్ వేసి ఆటను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ, మండల అధ్యక్షులు దుసరి రాఘవేంద్ర, బడుగు జహంగీర్, పులిపలుపుల మహేష్, మహేష్ కోలా, కల్లెం రాజ, నగేష్, సతీష్, కుండే గణేష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ


*ఆలేరుటౌన్, జనవరి 10, ప్రభాతవార్త:*



ఆలేరు పురపాలక సంఘం 6వ వార్డు బహదూర్‌పేటలో కురుమ సంఘం అద్యక్షులు కుళ్ల పెద్ద సిద్దులు, పెద్ద కురుమ వస్పరి బాలయ్య, పూజారి కుళ్ల రాంనర్సయ్య ఆధ్వర్యంలో 2023 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. మంగళవారం స్థానిక బహదూర్‌పేట కురుమ సంఘంలో కురుమలు ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా అధ్యక్షులు కుళ్ల పెద్ద సిద్దులు మాట్లాడుతూ ప్రతి సమావేశంనకు డైరెక్టర్స్ విధిగా హాజరు కావాలని, సభ్యులు ఐక్య మత్యముగా ఉంటే మనము ఏదైనా సాధించ వచ్చు అని సంఘం మరింత అభివృద్ధి కావాలంటే ప్రతి ఒక్క సభ్యుడు బాధ్యత వహించి నప్పుడే మనము అనుకున్న అభివృద్ధిని సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కుళ్ల సిద్దులు, వస్పరి నర్సయ్య, వస్పరి బాలయ్య, వట్టిపల్లి సిద్దిరాజు, వట్టిపల్లి అంజయ్య, బంద్రు బిక్షపతి, కుండే బీరయ్య, కుళ్ల అంజయ్య, బంద్రు రాజమల్లయ్య, వస్పరి స్వామి, కర్రె బాలయ్య, బర్మ శేఖర్, కుళ్ల శ్రీనివాస్, బీదని కొమురయ్య, వస్పరి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలి

*మోతె, జనవరి 10, ప్రభాతవార్త:*



టీపీటీఎప్ శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని మండల అధ్యక్షులు దామల్ల కోటేశ్వర రావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మోతె, నామవరం, రాఘవపురం, సిరికొండ, రావిపహాడ్, కూడలి, సర్వారం, బుక్కచర్ల, హుసేనాబాద్ పాఠశాలలో టీపీటీఎఫ్ సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించి క్యాలెంబర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ డీఏలు మంజూరు చేయాలని, నూతన పీఆర్సి కమిటీ చేయాలని, ప్రమోషన్లు, బదిలీలు వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిలర్ ఎస్‌కె. సుభాని, ఈ. సుధాకర్‌రెడ్డి, రాదాకృష్ణ, ఎల్. వెంకటేశ్వర్లు, రహేల్‌కుమారి, రమేష్, నాగమణి, నెల్లూరి సత్యనారాయణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మినరల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేసిన దాత రాజేష్‌రెడ్డి

*పెన్‌పహాడ్, జనవరి 10, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని మాచారం ఆవాసం గుడిబండ తండా, విద్యానగర్‌లలో వాటర్ ప్లాంట్లకు దాతలు ముదిరెడ్డి రంగారెడ్డి, రాజేష్‌రెడ్డి మంగలవారం శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ మాచారం విద్యానగర్ గుడిబండ తండా ప్రజల కోరిక మేరకు, ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని స్వరీయు ముదిరెడ్డి గవాస్కర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని తన సొంత నిదులతో వాటర్ ప్లాంట్లకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముదిరెడ్డి రంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ పల్లె సైదులు, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూలకంటి దుర్గారెడ్డి, బీజేపీ గ్రామశాఖ అధ్యక్షులు బొలక సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర ఆలయంలో కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు

*రాజాపేట, జనవరి 10, ప్రభాతవార్త:*



రాజాపేట మండలం రఘునాథపురం, కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర ఆలయంలో తిరుప్పావై 26వ రోజు ఆలయ అర్చకులు శ్రీ కృష్ణమాచార్యులు సూర్యోదయానికి ముందే ప్రభాత వేళ శ్రీ స్వామివారి గర్భాలయంలో వేంచేపు చేసిన శ్రీ గోదాదేవి అమ్మవారికి తిరుప్పావై పార్వాలు పాశురాలు పఠనం శ్రీ గోదా రంగనాథస్వామిని కొలుస్తూ అష్టోత్తర నామార్చనలు ప్రత్యేక పూజలు వైష్ణవ సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించారు.

# బ్లాంకెట్లు పంపిణీ చేసిన స్వచ్ఛంద సంస్థలు

*రాజాపేట, జనవరి 10, ప్రభాతవార్త:*



రాజాపేట మండలం రేణిగుంట గ్రామానికి చెందిన రావుల సుధాకర్ స్వచ్ఛంద సంస్థలతో కలిసి రాజాపేట, పుట్టగూడెం, కొండ రెడ్డి చెరువు, బేగం పేట గ్రామాల్లో బ్లాంకెట్లు పంపినీ చేశారు.

## అనారోగ్యంతో మహిళ మృతి

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 10 ప్రభాతవార్త



పట్టణంలోని 15వ వార్డుకు చెందిన జాడ రోజమ్మ కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ మంగళ వారం మృతి చెందారు. ఈ సందర్భంగా 15వ వార్డు కౌన్సిలర్ కోట నర్సింహా రావు, కెఎల్.ఎన్.రావు, కోటాహరి బాబులు మౌనం పాటిస్తూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి యోహాన్, దగ్గుపాటి బాబూరావు, కోలపూడి ఏసురత్నం, దగ్గుపాటి సతీష్, రాజారత్నం, అశోక్, చందు, సామ్యేల్, అంజయ్య, సుశీల, కర్నమ్మ, కవిత, మమత, సుందరమ్మ, మైసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సత్యనారాయణస్వామి వ్రతాలు



నేరేడుచర్లటౌన్ జనవరి 10 ప్రభాతవార్త

నేరేడుచర్లలోని శ్రీవిజయదుర్గ ఆలయంలో సోమవారం మల్లేశ్వరస్వామి, సత్యనారాయణస్వామి విగ్రహాలను ప్రతిష్టించి నెలరోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలను అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆలయ పూజారి మోదుగు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించగా అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ కొణతం ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొణతం చినవెంకటరెడ్డి, కోశాధికారి నాగండ్ల శ్రీధర్, ఉపాధ్యక్షులు కర్రి సూరిబాబు, కొణతం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

**- డీఈవో అశోక్**



మేళ్ళచెరువు జనవరి 10 ప్రభాతవార్త

స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలను, హరిజనవాడ పాఠశాలను జిల్లా విద్యాధికారి డిఈవో అశోక్ పరిశీలించారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ మన ఊరు, మన బడి పథకంలో ఉన్న అన్ని పాఠశాలలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈనెల 20వ తేది వరకు మనఊరు, మనబడి పాఠశాలల అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పందళ్లపల్లి శంకరరెడ్డి, ఎంఈవో సైదానాయక్‌తోపాటు ప్రజాప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామాలకు ఆర్టీసి బస్సు నడిపించాలి

నేరేడుచర్లరూరల్ జనవరి 10 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలోని పలు గ్రామాలకు ఆర్టీసి బస్సును నడిపించాలని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు కోరుతున్నారు. గతంలో జాన్‌పహాడ్, గుండెబోయినగూడెం, బొత్తలపాలెం, పెంచికల్‌దిన్న, కల్లూరు, మేడారం తదితర గ్రామాలకు ఆర్టీసి బస్సులు నడిపించేవారు. ఆటోల రద్దీ పెరగడంతో మిర్యాలగూడ ఆర్టీసి డిపో బస్సులు నడిపించడం బంద్ చేసింది. దీనవలన ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి, నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్రవిద్యుత్‌శాఖమంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డిలు జోక్యం చేసుకొని సూర్యాపేట, మిర్యాలగూడ, కోదాడ ఆర్టీసి డిపోల వారు గ్రామీణ ప్రాంతాలకు బస్సులు నడిపినట్లయితే విద్యార్ధులకు, ప్రయాణీలకు సౌకర్యంగా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.

## సమిష్టిగా, పకడ్బందీగా కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేయాలి

నేరేడుచర్లటౌన్ జనవరి 10ప్రభాతవార్త





రాష్ట్రంలోని ప్రజలందరికీ కంటి వెలుగు అందజేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 18నుండి చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరు సమిష్టిగా, పకడ్బందీగా అమలు చేయాలని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, ఎంఈవో శంకరయ్య, నేరేడుచర్ల, పెంచికల్‌దిన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారులు పున్నా నాగిని, వై.సీతామహాలక్ష్మిలు కోరారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాల్లో కంటివెలుగు కార్యక్రమంపై ప్రజాప్రతినిధులు, రిసోర్స్‌పర్సన్‌లు, ఆశావర్కర్లు, కార్యదర్శులు, అంగన్ వాడీలతో నిర్వహించినఅవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమం 100 రోజులు కొనసాగుతుందని, ప్రతిరోజు సుమారు300 మందికి కంటి పరీక్షలు నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేస్తారని, ఆపరేషన్ అవసరమైన వారికి సంబంధితఆస్పత్రి కి పంపిస్తారనాన్నరు. ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకొనే విధంగా ఇంటింటికి వెళ్లి చైతన్యం చేయాలని కోరారు. నేరేడుచర్ల మున్సిపాల్టీలో 15వార్డులు ఉన్నాయని, ప్రతి వార్డులో మూడురోజుల పాటు కంటి పరీక్షలు నిర్వహిస్తారన్నారు. మున్సిపాల్టీ పరిధిలో 18 సంవత్సరాలు పైబడిన వారు సుమారు 8,400మంది ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపివో విజయకుమారి, ఎంపిటిసి లింగయ్య, కౌన్సిలర్లు షేక్ బాషా, తాళ్లూరి సాయి, లలిత, అలక సరిత, వేమూరి నాగవేణి, షేక్ షహనాజ్, వైద్యసిబ్బంది శ్యామ్‌సుందర్‌రెడ్డి, జిఎం.నర్సయ్య, హరి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం కంటి వెలుగు కార్యక్రమం

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 10 ప్రభాతవార్త



మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అధ్యక్షతన సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్న దృక్పథంతో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమంకు సబంధించిన అవగాహనసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రంలో అంధత్వంతో బాధపడుతూ రంగుల ప్రపంచం ఆస్వాదించలేని ప్రజల కోసం కంటి వెలుగు కార్యక్రమం రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 18నుండి 100 పది దినాలలో పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. ముందస్తు ప్రణాళికతో అన్ని గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, సంబంధించిన డిపార్ట్‌మెంట్‌వారు సహకరించి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి పుష్పలత, మండల పశువైద్యాధికారి శ్రీనివాసరెడ్డి, మండలపంచాయితీ అధికారి ఎస్.కె.మౌలానా, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కర్నాటి అంజిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఆప్తామెట్రిస్ట్‌లు, సంబంధిత డాక్టర్లు, మండల రెవిన్యూ అధికారులు, సంఘబంధం సభ్యులు, ఎంపిఎం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, పంచాయితీ కార్యదర్శులు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కావేరికి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నేరేడుచర్లటౌన్ జనవరి 10 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో డిసెంబర్ 4న జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రిని, తమ్ముడిని కోల్పోయి తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఇటీవలే ఇంటికి వచ్చిన చిన్నారి కావేరికి తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ సూర్యపేట జిల్లా కమిటి ఆధ్వర్యంలో సేకరించిన రూ.1లక్ష 25 వేలను మంగళవారం నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అల్గుబెల్లి నర్సిరెడ్డి అందజేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యనభ్యసిస్తున్న కావేరికి ఇప్పటికే పాఠశాల నుండి రూ.1 లక్ష 50వేలు అందించారు. కావేరికి సహాయం అందజేస్తామని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా నాయకత్వం హామీ ఇవ్వగా నేడు రూ.1 లక్ష 25 వేలను అందజేశారు. ఈకార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్.సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, 8వ వార్డు కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత, జిల్లా కార్యదర్శి ఆర్.రవీందర్, యుటిఎఫ్ నాయకులు ఎన్.సాంబయ్య, వై.కృష్ణయ్య, బి.అక్కయ్య, ఆర్.శ్రీనివాస్, వీరయ్య, సైదిరెడ్డి, వి.కోటేశ్వరరావు, ఎల్.శ్రీనివాసరావు, నాగండ్ల నర్సింహారావు, కె.వెంకటేశ్వరరావు, వెంకటనర్సయ్య, రషీద్‌ఖాన్, నాగార్జున, మాధవి, అన్నపూర్ణ, కల్పన, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును ప్రజలంతా ఉపయోగించుకోవాలి

**- ఎండివో మహ్మద్ ఇసాక్ హుస్సేన్**

మేళ్ళచెరువు జనవరి 10 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన మండలస్థాయి కంటి వెలుగు అవగాహన సదస్సులో ఎండివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్ మాట్లాడుతూ ఈనెల 18వ తేది నుండి 100 రోజులపాటు నిర్వహించే కంటి వెలుగు ఉచిత శిబిరాలను మండల ప్రజలంతా ఉపయోగించుకోవాలని కోరారు. కంటి వైద్యనిపుణుల చేత ప్రతి గ్రామంలో ప్రజలందరికీ ఉచిత కంటి పరీక్షలు, అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు, కంటి అద్దాలు, ప్రతి ఒక్కరికి కంటి వెలుగు ప్రసాదించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల ఉద్యోగులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మండల ప్రజలందరికీ, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులందరికీ ఉచిత కంటి పరీక్షలు చేయించాలని కోరారు. కంటి వెలుగుపథకంను మండలమంతా సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, మండల వైద్యాధికారి డా.గుగులోతు వేణుగోపాలనాయక్, ఎంపివో వీరయ్య, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఎంపిటిసిలు, వైద్యాధికారులు, వైద్యసిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం: ఎమ్మెల్యే

*మిర్యాలగూడ క్రైం, జనవరి 10 ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు వరంలాంటిదని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 60మంది లబ్ధిదారులకు రూ.29లక్షల 9వేల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, జిల్లా రైతుబంధుసమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ దురగంపూడి నారాయణరెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, నాయకులు వీరకోటిరెడ్డి, హాతిరాంనాయక్, ఎండి యూసుఫ్, రవితేజ, వెంకటయ్య, నామిరెడి కరుణాకర్‌రెడ్డి,



జేరిపోతుల రాములుగౌడ్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌బిఅర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

*మిర్యాలగూడ క్రైం, జనవరి 10 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఉదయం, సాయంత్రం అల్పాహారం అందించిన ఎన్‌బిఅర్ ఫౌండేషన్ సహకారం అభినందనీయమని ఎంఇఓ బాలాజీనాయక్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎన్‌బిఅర్‌ఫౌండేషన్ అధ్వర్యంలో అందిస్తున్న అల్పాహార పథకాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సహకారంతో పదవ తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నందున వారికి పౌష్టికాహారం అందించే చర్యల్లో భాగంగా ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ అల్పాహారాన్ని



అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రజితమ్మ, ఉపాధ్యాయులు గురులక్ష్మి, రఫీ, పద్మావతి, నిర్మల, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును విజయవంతం చేయాలి

*త్రిపురారం, జనవరి 10 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంధత్వ నివారణ కొరకు చేపట్టిన 2వ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ అర్.శంకర్ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశమందిరంలో ఎంపిపి అనుముల పాండమ్మ అధ్యక్షతన నిర్వహించిన అవగాహన సమావేశంలో అయన మాట్లాడుతూ త్రిపురారం ప్రాథమిక అరోగ్యకేంద్రంలో పరిధిలోని 6 ఉప అరోగ్యకేంద్రాలో ఈనెల 18 నుండి నిర్వహించే కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య అరోగ్య సిబ్బంది, రెవిన్యూ, పంచాయతీరాజ్, ఐసిడిఎస్‌శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మండలంలో సిహెచ్‌ఓ తావునాయక్, సూపర్‌వైజర్ లక్ష్మినారాయణల అధ్వర్యంలో రెండు బృందాలు నిర్ణీత తేదీల్లో అయా గ్రామపంచాయతీలో ల్ల కంటి వెలుగు పరీక్షలు నిర్వహించడంతో పాటు 18ఏళ్లు నిండి అవసరమైన వారికి ఉచితంగా అద్దాలు, మందులు అందజేయనున్నట్లు తెలిపారు. శస్త్రచికిత్సలు అవసరమున్న వారికి



మిర్యాలగూడ, నల్లగొండలకు పంపనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ అలివేలుమంగమ్మ, జడ్‌పిటిసి ధనావత్ భారతి, వైస్‌ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, ఎంపిఓ దూపాటి బిక్షంరాజు, వైద్యాధికారిణి డాక్టర్ ప్రియాంక, సిబ్బంది వెంకటయ్య, ఉపేంద్ర, ధనమ్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు నాగమణి, ఫరీ్వన్, ఎపిఓ అశోక్, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ముగ్గుల పోటీలు



*మిర్యాలగూడ రూరల్, జనవరి 10 ప్రభాతవార్త*

తెలుగు లోగిలల్లో సంక్రాంతి పర్వదినం సందర్భంగా రంగురంగుల రంగవల్లులు అద్దే ముగ్గుల పోటీలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. పార్టీ అధ్వర్యంలో మండలంలోని వెంకటాద్రిపాలెం పరిధిలోని పారిశ్రామిక వాడలో పార్టీ అనుబంధ సంఘం మహిళా సమాఖ్య అధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో అయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం ముగ్గుల పోటీలో ప్రతిభకనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్యనాయకురాలు దుర్గమ్మ, పద్మ, ప్రమీల, శీలం సైదమ్మ, నాయకులు అంజన్న, రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రావ్‌కు అశ్రునివాళి

*త్రిపురారం, జనవరి 10 ప్రభాతవార్త*



మండలంలోని సత్యనారాయణపురం మాజీ సర్పంచ్ గుణం వెంకట్రావ్(60) గుండెపోటుతో మంగళవారం మృతి చెందాడు. మృతదేహాన్ని సందర్శించి మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డిలు మృతదేహంపై పూలమాలల వేసి నివాళులర్పించారు. సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు మృతునితో అయనకు ఉన్న అనుబంధాన్ని గురు చేసుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట సర్పంచ్ మద్దూరి శ్రీను, నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, పొలిశెట్టి అదినారాయణ, బాబిరెడ్డి, కళ్యాణ్‌చక్రవర్తి, ముత్యాల రామారావు, గంగరాజు, అంజనేయులు, కృష్ణారెడ్డి, మౌలానాలున్నారు.

# ఈనెల 12వ వాహనాలకు వేలం పాట

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 10:*

హాలియా ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన మూడు ద్విచక్ర వాహనాలు, ఒక మహింద్రా జీపు వాహనాన్ని ఈనెల 12వ తేదీన వేలం పాట నిర్వహిస్తున్నట్లు స్టేషన్ ఇన్‌చార్జ్ సీఐ వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టేషన్‌లో ఒకటి మహింద్రా జీపు చిన్న తరహా సరుకు రవాణా వాహనం, రెండు స్పెండర్ ప్లస్ ద్విచక్ర వాహనాలకు, ఒకటి సూపర్ ఎక్సల్ వాహనం ఉన్నదని ఇవి ప్రస్తుత మోడల్‌కు చెందిన వాహనాలని పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనాలనుకునే వారు ముందుగా ద్విచక్ర వాహనాలకు టోకెన్ అమౌంట్ 5వేల రూపాయలను, మహింద్రా జీపుకు 25వేల రూపాయలు కట్టాలని తెలిపారు. వాహనాలను కొనుగోలు చేయని వారి టోకెన్ అమౌంట్‌ను తిరిగి చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. అసక్తి గల వారు ఈనెల 12వ తేదీ ఉదయం 11 గంటల వరకు హాలియా ఎక్సైజ్ స్టేషన్‌లో జరిగే వేలం పాటలో పాల్గొనాలన్నారు.

# నేడు కంటి వెలుగుపై అవగాహన: జ్యోతిలక్ష్మి

*మిర్యాలగూడ రూరల్, జనవరి 10 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండల పరిధిలో ఈనెల 11న ఉదయం 10:30గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 2వ విడత కంటివెలుగు నిర్వహణపై ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమంలో నిర్వహణలో రెవిన్యూ, పంచాయతీరాజ్, వైద్య అరోగ్యశాఖ, ఐసిడిఎస్‌తో పాటు స్వయం సహాయ సంఘాలు పాలుపంచుకోవాలన్నారు. అలగడప ప్రాథమిక అరోగ్యకేంద్రం పరిధిలోని అన్ని అరోగ్య ఉపకేంద్రాలోల్ల పనిచేసే సిబ్బందితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపిఎంలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు తదితరులు సమావేశానికి హాజరుకావాలన్నారు. అమె వెంట ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, సీనియర్‌అసిస్టెంట్ భరద్వాజ్‌లున్నారు.

# సిఎంఅర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

*త్రిపురారం, జనవరి 10 ప్రభాతవార్త*



మండలంలోని మర్రిగూడెం గ్రామానికి చెందిన గోగుల వెంకటమ్మకు రూ.40వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మంగళవారం సర్పంచ్ బాలితే పద్మశ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు అరోగ్య అవసరాలు తీర్చే వరంలాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముష్టిపల్లి సైదమ్మసైదయ్య, వార్డు సభ్యులు రాణి, భద్రయ్య, నాయకులు బిట్టు శేఖర్, గందె అశోక్, సుంకరి సత్యమయ్య తదితరులు పాల్గొన్నారు.

నిధుల మంజూరి: మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో దెబ్బతిన్న రోడ్డు మరమ్మతులకు అర్‌అండ్‌బిశాఖ నుండి రూ.92లక్షలు మంజూరైనట్లు ఎఇ శిరీష్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామంలో రూ.26లక్షల వ్యయంతో 250మీటర్ల సిసి రోడ్డు, బొర్రాయిపాలెం నుండి అప్పలమ్మగూడెం వరకు బిటిరోడ్డు పనులకు రూ.66లక్షల నిధులు మంజూరయ్యాయని, అయా పనులను చేపట్టేందుకు ఈనెల 12న టెండర్ ప్రక్రియ ఉన్నట్లు అయన తెలిపారు.

# గురుకులంలో బ్యాగుల పంపిణీ:

*త్రిపురారం, జనవరి 10 ప్రభాతవార్త*

మండలంలోని ఎస్‌టి మినీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన బ్యాగులను మంగళవారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అయన వెంట ప్రధానోపాధ్యాయురాలు ఇంద్రశీలారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: ఎంపీపీ పోకల శ్రీవిద్య

*మాడ్గులపల్లి, జనవరి 10 ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని మాడ్గులపల్లి ఎంపీపీ పోకల శ్రీవిద్య అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 18 నుండి నిర్వహించనున్న కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజాప్రతినిధులు అధికారులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ పేద ప్రజలకు ఖరీదైన కంటి వైద్యాన్ని అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. పేద ప్రజల కోసం తెలంగాణ ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో ప్రజలకు అందుబాటులో వైద్యాన్ని అందిస్తుందన్నారు. కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలను చైతన్యం చేయాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్‌మౌలాలి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు



మారుతి వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు తూనం శోభ, అలుగుబెల్లి గోవిందరెడ్డి, చింతకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, సింగం శివ, ఎంపిడిఓ దండ జితేందర్‌రెడ్డి, పాములపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డా.సంజయ్, డా.సత్యనారాయణ, ఎంపిఎం నిజామోద్దీన్‌తో పాటు మండల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు వైద్య సిబ్బంది ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పంతంగిలో 'దివీస్' ఉచిత పశువైద్య శిబిరం

*చౌటుప్పల్, జనవరి 10 ప్రభాతవార్త*

గ్రామాల అభివృద్ధి కోసం దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని సర్పంచు బాతరాజు సత్యం అన్నారు. పంతంగి గ్రామంలో దివీస్ యాజమాన్యం మూగ జీవాల కోసం ఏర్పాటు చేసిన ఉచిత మెగా పశువైద్య శిబిరాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలు, సిసి రోడ్లు, డ్రైనేజి, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు, పాఠశాల విద్యార్థులకు బుక్స్, బ్యాగులు, సామాగ్రి తదితర అనేక సంక్షేమ పథకాలకు అధిక నిధులు వెచ్చివచడం అభినందనీయమన్నారు. అనంతరం పశువైద్య అధికారి డా॥శ్రావణ్‌కుమార్ ఆద్వర్యంలో వైద య సిబ్బంది పశువులకు పరీక్షలను నిర్వహించి ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. గ్రామానికి చెందిన రైతులు ఉచిత మెగా పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన



దివీస్ యాజమాన య్ంకు రైతులు, గ్రామ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, జి.వెంకటేశ్వర్లు, గ్రామస్తులు, రైతులు తదితరులున్నారు.

# సబ్సీడిపై రేషన్ బియ్యంను అందించాలని తహాశీల్దార్‌కు వినతి

*చౌటుప్పల్, జనవరి 10 ప్రభాతవార్త*

జుప్రజా పంపిణీ వ్యవస్థలో ఉచిత బియ య్ం పథకాన్ని ఎత్తవేయాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తహాశీల్దార్ పల్‌రెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డికి విన్నవించారు. ఈ మేరకు కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ జనవరి మాసం ప్రారంభం అయ్యి పది రోజులు గడుస్తున్నా నేటి వరకు పేదలకు అందించాల్సి న రేషన్ బియ్యంను అందించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి పేదలకు రేషన్ బియ్య ంను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగదేవి సైదులు, కార్మిక



సంఘం నాయకులు బొజ్జ బాలయ్య, నూనె సాలయ్య, బోయ యాదయ్య తదితరులున్నారు.

# ప్రజల కోసం కంటి వెలుగు కార్యక్రమం

*హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 10 ప్రభాతవార్త*

మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అధ్యక్షతన సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్న దృక్పథంతో తెలంగాణ రా ష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమంకు సబంధించిన అవగాహనసమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రంలో అంధత్వంతో బాధపడుతూ రంగుల ప్రపంచం ఆస్వాదించలేని ప్రజల కోసం కంటి వెలుగు కార్యక్రమం రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార ్యక్రమం ఈనెల 18నుండి 100 పది దినాలలో పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం





జరిగిందన్నారు.ము ందస్తు ప్రణాళికతో అన్ని గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు,సంబంధించిన డిపార్ట్‌మెంట్‌వారు సహకరించి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార ్యక్రమంలో మండల వైద్యాధికారి పుష్పలత, మండల పశువైద్యాధికారి శ్రీనివాసరెడ్డి, మండలపంచాయితీ అధికారి ఎస్.కె.మౌలానా, మండల సర్ప ంచ్‌ల సంఘం అధ్య క్షులు కర్నాటి అంజిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఆపా ్త్రలిస్టులు, సంబంధిత డాక్టర్లు, మండల రెవిన్యూ అధికా రులు, సంఘబంధం సభ్యులు, ఎంపిఎం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, పంచాయితీ కార్యదర్శులు, ఏఎన్‌ఎంలు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన సమాజాన్ని రక్షించడమే బీవీఎఫ్ లక్ష్యం

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 10:*



బహుజన సమాజాన్ని రక్షించడమే బీవీఎఫ్ లక్ష్యమని బీవీఎఫ్ రాష్ట్ర కోకన్వీనర్ సభావత్ బాబునాయక్ అన్నారు. మంగళవారం హాలియాలోని అర్‌అండ్‌బి అతిథి గృహంలో నాగార్జునసాగర్ నియోజకవర్గం బహుజన వాలంటీర్ ఫోర్స్ నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా కన్వీనర్‌గా నిరసనమెట్ల మహేష్, కోకన్వీనర్‌గా రమావత్ మధునాయక్, పెద్దవూర మండలం కన్వీనర్‌గా తుడుం మహేందర్, గుర్రంపోడు తరి నగేష్, త్రిపురారం ధనావత్ అశోక్‌లను నియమించారు. అనంతరం మాట్లాడుతూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు అర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తె కమిటీలను చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ అసెంబ్లీ ఉపాధ్యాక్షులు బత్తుల ప్రసాద్, కొమ్ము రమేష్, జిల్లా మధు, కలకొండ వెంకటేశ్, కుక్కమూడి ముత్యాలు, అదిమళ్ల సత్యం, లింగాల ప్రభాకర్, మేదరి శేఖర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలో ఛాయిస్ ప్రశ్నలు పెంచాలి: ఎస్ఎఫ్ఐ



*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 10:*

రాష్ట్రంలో పదవ పరీక్షలలో మొదటిసారిగా పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు మానసిక వత్తిడిని దూరం చేసేందుకు పదవ తరగతి పేపర్లలో 30 శాతం ఛాయిస్ ప్రశ్నలు పెంచాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ ధ్యక్షులు నల్లబెల్లి జగదీష్ అన్నారు. మంగళవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈపరీక్షలు రాస్తున్న విద్యార్థులంతా కరోనా సమయంలో అన్‌లైన్‌లో సరిగ్గా డిజిల్ విద్య ందుబాటులో లేని సమయంలో చదువుకోవడం మూలంగా సరైన అభ్యాసన లేని వారు, ఈపరిస్థితి దృష్ట్యా కనీసం ఛాయిస్ లేకుండా చేస్తే విద్యార్థులు నష్టపోతారన్నారు. పరీక్ష షెడ్యుల్‌లలో ప్రతి రోజు పరీక్ష ఉందని ఇది కూడా వత్తిడి పెంచుతుందని ప్రతి రోజు కాకుండా రోజు విడిచి రోజు పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈఅనుభవం ఉంది కావునా తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని ఛాయిస్ ఇవ్వాలని కోరారు.

# నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగితే కఠిన చర్యలు

*చౌటుప్పల్, జనవరి 10 ప్రభాతవార్త*



వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా జాతీయ రహదారులపై వాహనాలను నడిపితే మోటార్ వెహికిల్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చౌటుప్పల్ ఎస్ఐ సీత పాండు అన్నారు. రాచకొండ సిపి ఆదేశాల మేరకు మంగళవారం జాతీయ రహదారిపై వాహనాలను తనికీ చేశారు. ఈ సందర్భంగా నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనదారుల మోటార్ వెహికిల్ యాక్టు ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార ్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

# రైస్ మిల్లు డ్రైవర్లు, దిన కూలీలకు వేతనాలు పెంచాలి

**హుజూర్‌నగర్ జనవరి 10 ప్రభాతవార్త**

పట్టణంలోని రైస్ మిల్లులలో పని చేసే డ్రైవర్లు, రోజువారీ పని చేసే కూలీలు, కార్మికుల నెలవారీ వేతనాలు, రోజువారీ కూలీ పెంచాలని మిల్లర్స్ అసోసియేషన్ స్పందించాలని టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోశపతి కోరారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పొలిశెట్టి లక్ష్మినర్సింహారావుకు రైస్ మిల్లు డ్రైవర్స్, దిన కూలీల కోరికలకై డిమాండ్ నోటీస్ రెండవది ఇచ్చిన అనంతరం రోశపతి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడి వంటగ్యాస్ ధర రోజుకు ఒకసారి పెంచుతూ, మంచినూనె, కందిపప్పు, నిత్యావసరాలు విపరీతంగాపెంచుతున్నా వాటిపై ప్రభుత్వాలు అదుపు చేయలేని పరిస్థితిలో ఉంది. తక్షణమే కార్మికుల వేతనాలు పెంచడం వలన వచ్చే పండగలకు అప్పు చేయకుండా కార్మికులు పండగ చేసుకుంటారన్నారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పొలిశెట్టి లక్ష్మినర్సింహారావు స్పందించి సంక్రాంతి పండగ అనంతరం కార్మికులతోజాయి ంట్ చర్చలు జరిపి సమస్యలు పరిష్కరిస్తామని



హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైస్‌మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు అంకం కోటేశ్వరరావు, కార్యదర్శి లాలయ్య, రామయ్య, దిన కూలీల అధ్యక్షురాలు సామాల కోటమ్మ, ఎస్‌కె.మున్నీ, మంగమ్మ, స్వరూప, బుజ్జి, పద్మ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు

# కావేరికి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

**నేరేడుచర్లటౌన్ జనవరి 10 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో డిసెంబర్ 4న జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రిని, తమ్ముడిని కోల్పోయి తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఇటీవలే ఇంటికి వచ్చిన చిన్నారి కావేరికి తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా కమిటి ఆధ్వర్యంలో సేకరించిన రూ.1లక్ష 25 వేలను మంగళవారం నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అల్గుబెల్లి నర్సిరెడ్డి అందజేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యనభ్యసిస్తున్న కావేరికి ఇప్పటికే పాఠశాల నుండి రూ.1 లక్ష 50వేలు అందించారు. కావేరికి సహాయం అందజేస్తామని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా నాయకత్వం హామీ ఇవ్వగా నేడు రూ.1 లక్ష 25 వేలను అందజేశారు. ఈకార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్.సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్,మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, 8వ వార్డు కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత, జిల్లా కార్యదర్శి ఆర్.రవీందర్, యుటిఎఫ్ నాయకులు ఎన్.సాంబయ్య, వై.కృష్ణయ్య, బి.అక్కయ్య, ఆర్.శ్రీనివాస్, వీరయ్య, సైదిరెడ్డి,వి.కోటేశ్వ



రరావు, ఎల్.శ్రీనివాసరావు, నాగండ్ల నర్సింహారావు, కె.వెంకటేశ్వరరావు, వెంకటనరస్యయ్య, రషీద్‌ఖాన్,నాగార్జున, మాధవి, అన్నపూర్ణ, కల్పన, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టిగా, పకడ్బందీగా కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేయాలి

**నేరేడుచర్లటౌన్ జనవరి 10 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని ప్రజలందరికీ కంటి వెలుగు అందజేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 18నుండి చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరు సమిష్టిగా, పకడ్బందీగా అమలు చేయాలని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, ఎంఈవో శంకరయ్య, నేరేడుచర్ల, పెంచికల్‌దిన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారులు పున్నా నాగిని, వై.సీతామహాలక్ష్మిలు కోరారు.మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాల్లో కంటివెలుగు కార్యక్రమంపై ప్రజాప్రతినిధులు, రిసోర్స్ పర్సన్‌లు, ఆశావర్కర్లు, కార్యదర్శులు, అంగన్‌వాడీలతో నిర్వహించినఅవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమం 100 రోజులు కొనసాగుతుందని,ప్రతిరోజు సుమారు300 మందికి కంటి పరీక్షలు నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు,18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేస్తారని,ఆపరేషన్ అవసరమైన వారికి సంబంధితఆస్పత్రి కి పంపిస్తారన్నారు. ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకొనే విధంగా ఇంటింటికి వెళ్లి చైతన్యం చేయాలని కోరారు. నేరేడుచర్ల మున్సిపాల్టీలో 15వార్డులు ఉన్నాయని, ప్రతి వార్డులో మూడురోజుల పాటు కంటి పరీక్షలు నిర్వహిస్తారన్నారు. మున్సిపాల్టీపరిధిలో 18 సంవత్సరాలు పైబడిన వారు సుమారు 8,400మంది ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపివో విజయకుమారి, ఎంపిటిసి లింగయ్య, కౌన్సిలర్లు షేక్ బాషా, తాళ్లూరి సాయి, లలిత, అలక సరిత, వేమూరి నాగవేణి, షేక్ షహనాజ్, వైద్యసిబ్బంది శ్యామ్‌సుందర్‌రెడ్డి, జిఎం.నర్సయ్య,హరి సాగర్ తదితరులు





# వైభవంగా సత్యనారాయణస్వామి వ్రతాలు

**నేరేడుచర్లటౌన్ జనవరి 10 ప్రభాతవార్త**

నేరేడుచర్లలోని శ్రీవిజయదుర్గ ఆలయంలో సోమవారం మల్లేశ్వరస్వామి, సత్యనారాయణస్వామి విగ్రహాలను ప్రతిష్టించి నెలరోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలను అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆలయ పూజారి మోదుగు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించగా అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ కొణతం ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొణతం చినవెంకటరెడ్డి, కోశాధికారి నాగండ్ల శ్రీధర్, ఉపాధ్యక్షులు కర్రి సూరిబాబు, కొణతం కృష్ణారెడ్డి తదితరులు

# అనారోగ్యంతో మహిళ మృతి

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 10 ప్రభాతవార్త**



పట్టణంలోని 15వ వార్డుకు చెందిన జాడ రోజమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారంమృతి చెందారు. ఈ సందర్భంగా 15వ వార్డు కౌన్సిలర్ కోట నర్సింహారావు, కెఎల్.ఎన్.రావు, కోటాహరిబాబులుమౌనం పాటిస్తూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి యోహాన్, దగ్గుపాటి బాబూరావు, కోలపూడి ఏసురత్నం, దగ్గుపాటి సతీష్, రాజారత్నం, అశోక్, చందు, సామ్యేల్, అంజయ్య, సుశీల, కర్నమ్మ, కవిత,మమత ,సుందరమ్మ, మైసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భవిత దివ్యాంగుల కేంద్రం క్యాలెండర్ ఆవిష్కరణ

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 10 ప్రభాతవార్త**



పట్టణంలోని భవిత దివ్యాంగులకేంద్రం నందు చిన్నారులతో కూడిన క్యాలెండర్‌ను ఆరోగ్యమే మహాభాగ్యం ట్రస్ట్‌వారు చేయించారు. జడ్‌పిహెచ్‌ఎస్ ఎన్‌ఎస్‌పి క్యాంప్ హెచ్‌ఎం రాధాదుర్గ చేతుల మీదుగా ఆవిష్కరించనైనది. తదనంతరం కేంద్రంకు ట్రస్ట్‌వారు వెయింగ్ మిషన్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్‌ఎం వారిని అభినందించడమైంది. ఈ కార్యక్రమంలో పిఎస్ హెచ్‌ఎం యతిపతిరావు, చైర్మన్ శీలం వెంకీ, సభ్యులు శ్రీను, ఫిజియోథెరపిస్ట్ మీరా, ఐఈఆర్‌పి శ్రీనివాస్, సిఆర్‌పి సైదులు, ఎంఐఎస్ సమీనా, ఆయా నాగమణి, భవితకేంద్రం చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలకు అన్ని సౌకర్యాలు కల్పించాలి



**మేళ్ళచెరువు జనవరి 10 ప్రభాతవార్త**

స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలను, హరిజనవాడ పాఠశాలను జిల్లా విద్యాధికారి డిఈవో అశోక్ పరిశీలించారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ మన ఊరు, మన బడి పథకంలో ఉన్న అన్ని పాఠశాలలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈనెల 20వ తేది వరకు మనఊరు, మనబడి పాఠశాలల అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పందళ్లపల్లి శంకరరెడ్డి, ఎంఈవో సైదానాయక్‌తోపాటు ప్రజాప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును ప్రజలంతా ఉపయోగించుకోవాలి

**- ఎండివో మహ్మద్ ఇసాక్ హుస్సేన్**

*మేళ్ళచెరువు జనవరి 10 ప్రభాతవార్త*




స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన మండలస్థాయి కంటి వెలుగు అవగాహన సదస్సులో ఎండివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్ మాట్లాడుతూ ఈనెల 18వ తేది నుండి 100 రోజులపాటు నిర్వహించే కం టి వెలుగు ఉచిత శిబిరాలను మండల ప్రజలంతా ఉపయోగించుకోవాలని కోరారు. కంటి వైద్యనిపుణుల చేత ప్రతి గ్రామంలో ప్రజలందరికీ ఉచిత కంటి పరీక్షలు, అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు, కంటి అద్దాలు,ప్రతి ఒక్కరికి కంటి వెలుగు ప్రసాదించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అనా న్రు. ప్రజాప్రతినిధులు, అన్ని శా ఖల ఉద్యోగులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మండల ప్రజలందరికీ, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విదా ్య ర్థులందరికీ ఉచిత కంటి పరీక్షలు చేయించాలని కోరారు. కంటి వెలుగుపథకంను మండలమంతా సక్రమంగా సద్వి నియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో ఎంపిపి కొట్టె పద ్మసైదేశ్వరరావు, మండల వైద్యాధికారి డా.గుగులోతు వేణుగోపాలనాయక్, ఎంపివో వీరయ ్య, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఎంపిటిసిలు, వైదా ్యధికారులు, వైద్యసిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొనా న్రు.

# కంటి వెలుగును విజయవంతం చేయాలి

*తిరుమలగిరి జనవరి 10 ప్రభాతవార్త*




ఈ నెల 18 నుండి రా ష్ట్రప్రభుత్వం నిర్వహించే రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రతి ఒక ్కరు సహకరించాలని ఎంపిపి నెమరుగొముల స్నేహలత అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కంటి వెలుగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంల పరిధిలోని ప్రజలందరికీ కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు అందిస్తామని చెప్పారు. ప్రభుత్వం నిర్వహించే కంటి వెలుగు కార ్యక్రమాన్ని దిగి ్వజయంగా పూర్తి చేయాలని ఆమె కోరారు. ఈకార ్యక్రమంలో మండల తహసిల్దార్ రమణారెడ్డి, మన్సిపల్ కమీషనర్ దండు శ్రీను, డాక్టర్ మల్లెల వందన, ఎంపివో మారయ ్య, సిహెచ్‌వో బిచ్చునాయక్, కౌన్సిలర్ బత్తుల శ్రీను, ఎంపిడివో శ్రీను, సర ్పంచ్‌లు, కార్యదర్శులు ఐకెపి సిబ్బంది, ఆర్‌పిలు, ఆరోగ్యసిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలకు ఆర్టీసి బస్సు నడిపించాలి

*నేరేడుచర్లరూరల్ జనవరి 10 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలోని పలు గ్రామాలకు ఆర్టీసి బస్సును నడిపించాలని ఆయా గ్రామాల సర ్పంచ్‌లు, ఎంపిటిసిలు కోరుతునా న్రు. గతంలో జాన్‌పహాడ్, గుండెబోయినగూడెం, బొత్తలపాలెం, పెంచికల్‌దిన ్న, కల్లూరు, మేడారం తదితర గ్రామాలకు ఆర్టీసి బస్సులు నడిపించేవారు. ఆటోల రద్దీ పెరగడంతో మిర్యాలగూడ ఆర్టీసి డిపో బస్సులు నడిపించడం బంద్ చేసింది. దీనవలన ప్రజలు అనేక రకాల ఇబ ్బందులకు గురవుతున్నారు. వెంటనే హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి, నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్రవిద్యుత్‌శాఖమంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డిలు జోక్యం చేసుకొని సూర్యపేట, మిర్యాలగూడ, కోదాడ ఆర్టీసి డిపోల వారు గ్రామీణ ప్రాంతాలకు బస్సులు నడిపినట్లయితే విద్యార్థులకు, ప్రయాణీలకు సౌకర్యంగా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.

# దొడ్డ నర్సయ్య 24 వర్ధంతి సభను విజయవంతం చేయండి



*తిరుమలగిరి జనవరి 10 ప్రభాతవార్త*

తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, మాజీ శాసనసభ్యుడు దొడ్డా నర్సయ్య 24వ వర్ధంతిని విజయవంతం చేయాలని సిపిఐ రా ష్ట్ర కార్యవర ్గసభ్యులు గన్నా చంద్రశేఖర్ కోరారు. మంగళవారం తిరుమలగిరి మార్కెట్‌లో ఏరా ్పటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాయుధ పోరాట కాలంలో నల్లగొండ జిల్లాకు ఉద్యమ కమాండర్‌గా దొడ్డ నర్సయ్య నాయకత్వాన మొదటిదళం ఏరా ్పటైందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగపోరాటంలో 4,500 మంది అమరులయ్యారని వారి ఆశయాలు, ఉద్యమస్ఫూర్తిని కొనసాగించాలన్నారు. చిలుకూరులో దొడ్డ నర్సయ ్య 24వ వర్ధంతి సభను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇంఛార్జ్ వెల్లంల యాదగిరి, రైతుసంఘంజిల్లా గౌరవ అధ్యక్షులు మూలగుండ్ల లక్ష ్మయ్య, పాల్వాయి పున ్నయ ్య, మల్లేష్‌తదితరులు పాల్గొన్నారు.

# మోడల్‌స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తులు

*తిరుమలగిరి జనవరి 10 ప్రభాతవార్త*

మున్సిపాల్టీకేంద్రంలోని అనంతారం మోడల్‌స్కూల్ 6వ తరగతిలో 100 సీట్లు, 7 నుండి 10వ తరగతి వరకు ఖాళీలకు విద్యార్థిని, విదా ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని అనంతారం మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10 నుండి 15 వరకు దరఖాస్తు చేసుకోవాలని చెపా ్పరు. ఏప్రిల్ 16న పరీక్షలు ఉంటాయని, మే 15న ఫలితాలు ఉంటాయన్నారు. 24న సర్టిఫికెట్లు పరిశీలించి పాఠశాలలో చేర్చుకుంటామని తెలిపారు.

# టిఎస్‌యుటిఎఫ్ 5వ మహాసభ



# పోస్టర్ ఆవిష్కరణ

*తిరుమలగిరి జనవరి 10 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ తిరుమలగిరి మండలశాఖ ఆధ్వర్యంలో టిఎస్ యుటిఎఫ్ రా ష్ట్ర 5వమహాసభల ఆహ్వాన పత్రికను, 2023 ఇంగ్లీష్ నూతన కా ్యలెండర్‌ను స్థానిక జడ్‌పిహెచ్‌ఎస్ తిరుమలగిరిలో ఆశాఖ అధ్యక్షుడు చల్లగుండ్ల సోమయ ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన ్న డిఏ బకాయిలు, పిఆర్‌సీ బకాయిలు విడుదల చేయాలని, సంక్రాంతి సెలవుల్లో ప్రమోషన్‌తో కూడిన బదిలీలు చేపట్టాలని, కెజివిబి, మోడల్‌స్కూల్ పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్య క్రమంలో టిఎస్‌యుటిఎఫ్ ప్రధాన కా ర్యదర్శి విఎల్‌ఎన్.చారు ్యలు,

# మన ఊరు మన బడి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**ఎంపిపి బాలాజి నాయక్**



*అడవిదేవులపల్లి,10జనవరి, ప్రభాతవార్త:*

మన ఊరు మనబడి పథకం కింద మంజూరైన పాఠశాలల్లో చేపడుతున్న పనులు వేగవంతంగా పూర్తి చేయాలని మండలపరిషత్ అధ్యక్షులు ధనావత్ బాలాజి తెలిపారు. మంగళవారం మండల పరిధలోని ఉల్చయపాలెం గ్రామపంచాయితీ బంగారుగడ్డ ప్రాథమిక పాఠశాలలో మనఊరు మనబడి పథకం కింద మంజూరైన నిధులతో చేపడుతున్న ఎలక్ట్రిఫికేషన్ మైనర్ మేజర్ పనులు, కిటికీలు, తలుపుల మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి వసతి కల్పన లక్ష్యంగా మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలలు తయారు అవుతున్నాయని పేర్కొన్నారు. అన్ని వసతులతో పాటు ఆంగ్లమాధ్యంలో విద్యాబోధన చేసే ప్రభుత్వ పాఠశాలలను ఆదరించాలని కోరారు. వారి వెంట మండల విద్యాధికారి బాలాజి నాయక్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాద్యాయులు ఎల్. వెంకన్న, అబ్బాస్ అలీ, వి. శశిధర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి

*అడవిదేవులపల్లి,10జనవరి, ప్రభాతవార్త:*



తెంగాణ రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమానికి పూర్తి భరోసానిస్తున్నఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని మిర్యాలగూడ శాసన సభ్యులు నల్లమోతు బాస్కర్‌రావు అన్నారు. మంగళవాం మిర్యాలగూలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అడవిదేవులపల్లి మండలంలోని వివిద గ్రామాలకు చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణి చేశారు. బంగారికుంట తండాకు చెందిన ముడావత్ గణేష్‌కు 60వేలరూపాయలు, చంప్లా తండా సర్పంచ్ పి.బాలాకు 60వేలు, అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన శ్రీనుకు లక్షరూపాయలు, నడిగడ్డకు చెందిన లాలుకు 16వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని , ప్రాణాపాయ స్థితిలో ఉన్ననిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్సకు ఆర్థిక సహాయం అందజేస్తుందని పేర్కొన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సిఎం కెసిఆర్ పెద్ద పీట వేస్తున్నారని, అనారోగ్యంతో ఉన్నవారం బాధపడవద్దని ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం అందిస్తామని ఎమ్మెల్యే బాస్కర్ రావు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, ఎంపిపి ధనావత్ బాలాజి నాయక్, జెడ్‌పిటిసి కుర్ర సేవ్యానాయక్, బిఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, మొల్కచర్ల ఎంపిటిసి కుర్ర కాంతికృష్ణ కాంత్, చంప్లాతండా సర్పంచ్ పి.బాలానాయక్, రాహుల్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాల విద్యాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం: నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

**పెద్దవూర, జనవరి 10 ప్రభాతవార్త:**

మండలంలోని గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఆహ్వానం మేరకు విద్యార్థులకు నూతన బ్యాగులు, ట్రంక్ బాక్సులు, షూలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి విద్యార్థులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి స్కూల్ బ్యాగ్స్, ట్రంక్ బాక్సులు, స్కూల్‌షూలను పంపిణీ చేశారు. తదానంతరం విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక నిరుపేదలైన షెడ్యూల్ కులాలు, తెగలు, మైనార్టీలు, బడుగు బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు సీఎం కెసిఆర్ స్థాపించారని చెప్పారు. కార్పొరేట్ స్థాయి విద్య అందించేందుకు అన్ని వర్గాలకు గురుకులాలను తీసుకవచ్చిన ఘనత సీఎం కెసిఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. ఒక్క విద్యార్థికి లక్ష 25వేల రూపాయలు ఖర్చు చేయడం గొప్ప విషయమని, ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని



రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిపి చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, తిరుమలగిరి సాగర్ మండల ఎంపిపి భగవాన్‌నాయక్, సర్పంచ్ నడ్డి లింగయ్యయాదవ్, స్థానిక ఎంపీటీసీ కృష్ణారావు, పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి సీఎం కెసిఆర్ కృషి: నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

**పెద్దవూర, జనవరి 10 ప్రభాతవార్త:**

గ్రామాలాభివృద్ధికి తెలంగాణ సీఎం కెసిఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మంగళవారం పెద్దవూర మండలం కొత్తలూర్, బసిరెడ్డిపల్లి గ్రామాల్లో గ్రామానికి 20లక్షల చొప్పున మంజూరైన నిధులతో సీసీ రోడ్ల పనులు, బసిరెడ్డిపల్లి నూతన గ్రామపంచాయతీ భవన శంకుస్థాపన నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తమవంతు కృషి చేస్తానని అన్నారు. తెలంగాన రాష్ట్ర ఏర్పడిన తరువాత గ్రామాలలో అభివృద్ధితో కలకలాడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర జడ్పీటిసి అబ్బిడి కృష్ణారెడ్డి, ఎంపీపీ చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, తిరుమలగిరి సాగర్ మండలం భగవాన్‌నాయక్, బసిరెడ్డిపల్లి సర్పంచ్ నరాల కొండయ్య, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్యయాదవ్, పెద్దగూడెం సర్పంచ్ మల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు గోన విష్ణువర్ధన్‌రావు, వైస్ ఎంపిపి గోనే వివేక్‌రావు, పెద్దవూర పిఏసిఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిపి కూరాకుల అంతయ్యయాదవ్, బెడుదూరి వెంకట్‌రెడ్డి, రవినాయక్, మునిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంధత్వరహిత తెలంగాణే లక్ష్యం

### ..,. కంటివెలుగును విజయవంతం చేయాలి

### ,ఎంపిపి, జెడ్‌పిటిసి

### కంటివెలుగు కార్యక్రమంపై అవగాహన సదస్సు

**చింతపల్లి,10 జనవరి,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కంటి సమస్యలు దూరంచేసే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నరెండవ దఫా కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలిన ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్,నల్లగొండ జిల్లా మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్‌కమిటి చైర్మన్ ,చింతపల్లి జెడ్‌పిటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి అన్నారు.చింతపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కంటివెలుగు 2అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నరెండవదఫా కంటివెలుగు కార్యక్రమం ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో ముందుకు వెళ్ళాలని అన్నారు. అదేవిదంగా అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని, ఎక్కడా నిర్లక్ష్యంవహించవద్దని అన్నారు. మొదటివిడత కంటివెలుగు కార్యక్రమం 8నెలలు జరిగిందని, రెండవ విడత కంటివెలుగు కార్యక్రమం 100రోజులలో పూఇర్త చేయాల్సి ఉంటుందని, ఇందుకొసం గంతంకంటే టీములు పెంచి ప్రజలందరకీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు పంపిణి చేస్తారని అన్నారు. రోజువారి వైద్యసేవలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రాజు, డిప్యూటి తహసీల్దార్ హర్షద్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, సర్పంచులు పున్రెడ్డి సుమతిరెడ్డి, కాయితి జితేందర్‌రెడ్డి, కేశగోని రవీందర్, బాల్‌సింగ్ నాయక్, దీప్‌లాల్ నాయక్,ఎంపిటిసిలు ఎల్లంకి వరలక్ష్మి, అశోక్, బూర్గు ధనమ్మ, పెద్ద మల్లయ్య,చెట్టిపల్లి కిష్టమ్మ రాములు, మండల వైద్యాధికారులు శ్రీదేవి, వంశికృష్ణ,పంచాయితీ కార్యదర్శులు , మండల ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను,స్థంభాలను తొలగించాలి

**.చింతపల్లి,10 జనవరి,ప్రభాతవార్త:**

ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను,స్థంభాలను తొలగించాలని బిజెపి పార్టీ మండలశాఖ నాయకులు మంగళవారం విద్యుత్ ఏఈకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు శివర్ల రమేష్ మాట్లాడుతూ రాజ్యానాయక్ తండాలో సుమారు 10ఇండ్ల మీదుగా ప్రమాదకరంగా 11కెవి విద్యుత్ తీగలు ఉన్నాయని, దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని గిరిజన తండావాసులు భయాంధోళనకు గురవుతున్నారని అన్నారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలని పలుమార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసువచ్చినా పట్టించుకోలేదని వాపోయారు. 4విద్యుత్ స్థంభాలను తొలగించానిగతంలో2019లోఅధికారుల ప్రతిపాదనలు ప్పటివరకుప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో పనులు ముందుకు సాగటంలేదని ఆవేధన వ్యక్తం చేశారు. తండాలోని ప్రజలంతా నిత్యం ప్రాణాలను



అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నారని అన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిస్కారానికి కృషి చేయాలని ఏఈకి వినతి పత్రం అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు? వెన్నం శేఖర్,గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మంగులాల్ నాయక్, మోర వెంకటరమణ,కుందేళ్ల శ్రీశైలం, వడిత్యబాసి, రమావత్ నిరంజన్, జ్యోతి, వడ్త్యా లక్పతి, పాల్గొన్నారు

## ఉచిత వైద్య శిభిరం

**చింతపల్లి,10 జనవరి,ప్రభాతవార్త:**



చింతపల్లి మండలంలోనని రోటిగడ్డ తంగా గ్రామంలో నార్కెట్‌పల్లి కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక సర్పంచ్ ఇస్తావత్ పద్మపూల్‌సింగ్ పాల్గొని మాట్లాడుతూ మారుమూల తండా వాసులకు ఉచిత వైద్యశిభిరం ఏర్పాటుచేసిన హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రోహిన్, వాణి,సాయిప్రియ, దేవేందర్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సుదా కోఆపరేటివ్ బ్యాంక్ ఆత్మీయ సమ్మేళనం

**నల్లగొండ అర్బన్,10జనవరి, ప్రభాతవార్త:**

నల్లగొండ పట్టణంలోని రెస్టారెంట్ బాంకెట్ హాల్‌లో సుదా కోఆపరేటివ్ బ్యాంక్ నల్లగొండ బ్రాంచ్ ఆత్మీయ సమ్మేళనం మంగళవారం జరిగింది.ఈ సమ్మేళనంలో బ్యాంకు సిఇవో, ఎండి. పెద్దిరెడ్డి గణేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.పెద్ద బ్యాంకులకు దీటుగా సుదా కోఆపరేటివ్ బ్యాంక్ సేవలందిస్తుందని చైర్మన్ మీలా మహదేవ్ సిఇవో,ఎండి. గణేష్‌లు అన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు సేవలను తెలిపే బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు సుదాబ్యాంకు సేవలపట్ల సంతృప్తి వ్యక్తం చేసి, పలు సూచనలు చేశారు. ఈ సమ్మేళనంలో డైరెక్టర్లు కె. శంకర్‌లాల్, శ్రవణ్‌కుమార్ విశిష్ట అతిథులుగా పాల్గొనగా, వేణు సంకోజ్,చొల్లేటి ప్రభాకరాచారి, డిసిసిబి డియం.ఏ.అశోక్‌కుమార్; వెంకటనర్సయ్య, సురేష్,పర్యావరణకార్యకర్త మిట్టపల్లి సురేష్‌గుప్తా, డాక్టర్ పుల్లారావు, రఘుపతి,బ్యాంకు మేనేజర్ భీస్మాచారి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## వీడియో జర్నలిస్టును పరామర్శించిన పల్లి రామరాజు

**నల్లగొండఅర్బన్, 10జనవరి,ప్రభాతవార్త:**



నల్లగొండ పట్టణానికి చెందిన వీడియో జర్నలిస్టు వంటెపాక నగేష్ ఇటీవల అనారోగ్యానికి గురికాగా అతడిని నల్లగొండ బారాస టౌన్ ప్రెసిడెంట్ ,ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్ , 8వవార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్ పరామర్శించి 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా 41వార్డు కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్‌రెడ్డి , వీడియో జర్నలిస్టులు ,తదితరులు పాల్గొన్నారు.

## అజ్మీర్ దర్గాను సందర్శించిన సుఖేందర్‌రెడ్డి

**నల్లగొండఅర్బన్, 10జనవరి,ప్రభాతవార్త:**



రాజస్తాన్ రాష్ట్రంలోని దర్గాను తెలంగాణ రాష్ట్ర శాసన మండలిచైరమన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డిలు సందర్శించారు. నల్లగొండ జిల్లా జెడ్‌పి ఫ్లోర్ లీడర్ రాంరెడ్డి, నిజామాబాద్ డిసిసిబి చైర్మన్ బాస్కర్‌రెడ్డిలు ఉన్నారు.

## సంక్రాంతి క్రీడోత్సవాలు

**కేతేపల్లి,10జనవరి,ప్రభాతవార్త:**

నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలోని తుంగతుర్తి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల 12నుండి 15వ తేదీవరకు క్రీడోత్సవాలు నిర్వహించబడతాయని తుంగతుర్తి క్రీడల నిర్వహణ కమిటివారు తెలిపారు.ఈ సందర్భంగా కబడ్డీ,షటిల్,వాలీబాల్,ముగ్గుల పోటీలు నిర్వహించి ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయడం జరుగుతుందని అన్నారు.పూర్తి వివరాలకు క్రీడల నిర్వహణ కమిటిని సంద్రించాలని అన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి నోటిఫికేషన్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల అయిందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈనెల 10 నుంచి ఫిబ్రవరి 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 7వ తరగతి నుంచి 10 తరగతి వరకు ఆయా తరగతుల్లో మిగిలిన సీట్లకు కూడా దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

మండలంలోని పోరెండ్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు మంగళవారం సామూహిక అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ రెడ్డి త్రివేణి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని చిన్నారులకు అందించాలని సూచించారు. పిల్లలకు మంచి పోషకాహారం కేంద్రాల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వాములు కావాలి

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో పురాతన దేవాలయం శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయాన్ని ఆగస్టు మాసంలో జీర్ణోద్ధారణ చేసి నూతన ఆలయం నిర్మాణం పూర్తి చేసుకుని ఈనెల అంటే జనవరి మాసం 22 ఆదివారం, 23 సోమవారం, 24 మంగళవారం పునర్ ప్రతిష్ట కార్యక్రమం, విగ్రహ, ధ్వజస్తంభ, హనుమాన్ విగ్రహ ప్రతిష్ట అనంతరం, మంగళవారం స్వామివారి కళ్యాణ మహోత్సవ మహా అన్నదాన కార్యక్రమం (బంతి భోజనాలు, అరటి ఆకులతో)నిర్వహించబడునని ఆలయ నిర్వాహకులు తెలిపారు. కావున ఇట్టి బృహత్తర కార్యక్రమానికి ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి (నిర్మాణ కార్యక్రమానికి) 10వేల రూపాయల పైన విరాళాలు ఇచ్చిన భక్తులు పేర్లు స్థిరంగా లిఖించబడతాయని తెలిపారు. విగ్రహాలు, వస్తురూపేనా సమర్పించిన భక్తుల పేర్లు కూడా లిఖించబడతాయని అన్నారు. ఇంకా స్వామివారి ఆలయ అభివృద్ధికి సహకరించవలసిన భక్తుల పేర్లు ప్రతిష్టత వరకే పరిగణలోకి తీసుకోబడునని దాతలు ఈ విషయాన్ని గమనించి సహకరించగలరని కోరారు.

## ఘనంగా స్ఫూర్తి పురస్కారాల వేడుకలు

కరీంనగర్ భగత్‌నగర్, ప్రభాతవార్త :



స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ కరీంనగర్ ఆధ్వర్యంలో పూర్తి పురస్కారాల వేడుకలు చాలా ఘనంగా జరిగాయి స్థానిక శ్రీనివాస్ హోటల్‌లో మంగళవారం జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ హాజరై మాట్లాడుతూ... స్ఫూర్తి స్వచ్ఛంధ సంస్థ మంచి కార్యక్రమాలతో సమాజానికి దిశా నిర్దేశం చేస్తున్నదని, సంస్థ అధ్యక్షులు కొండూరు జగన్మోహన్‌రావు విద్యాభిమానిగా సమాజహితైషిగా మంచి కార్యక్రమాలను చేపడుతున్నారని అభినందించారు. జీవన సాఫల్య పురస్కారం అందుకున్న వలిమెడ రాజేశ్వర్‌రావు తెలంగాణ గర్వించదగిన గొప్ప రైతు సేవకులని తాను ఎదగడమే కాకుండా పది మందికి దారి చూపించే విధంగా డైరీని నిర్వహిస్తున్నారని శ్వేత విప్లవ పితామహునిగా పేరుందిన వర్గీస్ కురియన్ స్ఫూర్తితో తెలంగాణలో పాల ఉత్పత్తిదారులకు దిశా నిర్దేశం చేస్తూ సమాజ సేవ ప్రతి రోజు రెండు లక్షల లీటర్లకు పైగా పాల ఉత్పత్తి అమ్మకాలు జరగడం ఆనందదాయకమని సంస్థ అభివృద్ధి చెందాలని రాజేశ్వరరావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ప్రధాన కార్యదర్శి గిరిబాబు, రైతులు, పాల ఉత్పత్తిదారులు, కవులు, రచయితలు తదితరులు పాల్గొన్నారు.

## నవజాతి శిశువుల సంరక్షణపై అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన

మల్యాల, ప్రభాత వార్త:



ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టు ఆధ్వర్యంలో మంగళవారం నవజాతి శిశువుల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బలహీనమైన నవజాతి శిశువుల సంరక్షణ గుర్తించడం అదనపు ఆహారం సమయానికి మొదలుపెట్టేలా నిర్వహించుకోవడం, అతి తీవ్ర లోప పోషణ గుర్తించడం తో పాటు నివారణ అనారోగ్యంతో ఉన్న శిశువులకు పోషకాహారం అందించడంపై అవగాహన కల్పించారు. పుట్టిన శిశువులకు ఎలాంటి ఆహారం తీసుకోవాలి, తల్లిపాలు ఎలా తాగించాలి, బలహీనమైన శిశువులకు అందించాల్సిన ఆహారం, ఆరు నెలలు దాటిన పిల్లలకు ఆహారం వంటి కార్యక్రమాలపై అంగన్‌వాడీ టీచర్లు ఆశావర్కర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నర్సింగ్ రాణి, సూపర్‌వైజర్లు రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బల్మూరి

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని కనపర్తి గ్రామానికి చెందిన పంజాల నారాయణ, రెడ్డిపల్లిలో శివరాత్రి లక్ష్మి, కోర్కల్ గ్రామంలో కనుకమ్ములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ బల్మూరి వెంకట్ మంగళవారం మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నిర్వాహక అధ్యక్షులు హుస్సేన్, నేతలు జున్నుతుల మధుకర్ రెడ్డి, సుకాసి యాదగిరి, వెంకన్న, అనిల్ రెడ్డి, పైడి కుమార్, ప్రశాంత్, రంజిత్, కుమార్, భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ బస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్టీసి చైర్మన్

కరీంనగర్, ప్రభాతవార్త :



కరీంనగర్ బస్ స్టేషన్‌ను ఆర్టీసి చైర్మన్, నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గ శాసన సభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంక్రాంతి సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని బస్సులను నడపాలని అధికారులకు ఆదేశించారు. సంక్రాంతి సందర్భంగా ప్రయాణికుల సౌకర్యార్థం త్రాగునీరు అందించాలని, మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం బస్ స్టేషన్ వద్ద దుకాణ సముదాయాలను తనిఖీ చేశారు. ప్రయాణికుల కోసం వేచి ఉండే ప్లాట్ ఫాములను పరిశీలించారు. ప్రయాణికులను, అధికారులను బస్ స్టేషన్ వద్ద బస్సుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికుల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించాలన్నారు. ఆర్టీసి సంస్థను ప్రతి ఒక్కరు ఆదరించాలని ప్రయాణికులకు సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఈడి కరీంనగర్ జోన్ వెంకటేశ్వర్లు, రీజినల్ మేనేజర్ కుసురుత్‌ఖాన్, డిపో మేనేజర్ మల్లయ్య, పర్సనల్ ఆఫీసర్ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మరణం తర్వాత కూడా మధునయ్య కళ్లు పదిలం

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం కొమిరె(భీమరపల్లి) గ్రామ నివాసి అయిన జీడి మధునయ్య మరణించి కూడా ఆయన కళ్ల పదిలంగా ఉంచుకున్నాడు. కాగా కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో ఎల్.వి. ప్రసాద్ ఐ బ్యాంక్ గాజుల సతీష్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదారాబాద్ ఐ బ్యాంక్‌కు పంపించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారుడు సదయ్య, స్వరూప, కూతురు రమ, రజిత, మనుమల్లు నవీన్, ప్రవీణ్, దిలీప్ లకు సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, డాక్టర్ వేణు, వాసు లు అభినందించి ధన్యవాదములు తెలిపారు.

## నేత్రదానం, అవయవదానం చేసి ఆదర్శంగా నిలవాలి

ఓదెల, ప్రభాత వార్త:



జడ్‌పిహెచ్ఎస్ ఓదెల పాఠశాలలో అవయవ దానం, నేత్రదానం చేసి అందరికి ఆదర్శంగా నిలవాలని, ఓదెల మండలాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అవేర్నెస్ ప్రోగ్రాం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రావణ్ కుమార్, సిహెచ్ లింగమూర్తి, ఓదెల గ్రామ వైద్యులు మేర్గు భీష్మాచారి, పాఠశాల విద్యా కమిటి చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, పాఠశాల ఇంచార్జి హెచ్ఎం బండి శోభారాణి, పాఠశాల ఉపాధ్యాయులు తాళ్ళపల్లి శారద, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయాలి

**- జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**

జమ్మికుంట, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కంటి వెలుగు రెండో దశ త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం కంటి వెలుగు శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేసి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, మేనేజర్ భూపాల్ రెడ్డి, కౌన్సిలర్లు పాతకాల రమేష్, శ్రీపతి నరేష్, డిఈ ప్రభాకర్, వావిలాల డాక్టర్ సన, జవిరియా, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ సంధ్యా రాణి, హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి, సూపర్‌వైజర్లు రత్న కుమారి, అరుణ, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట, జనవరి 10, ప్రభాతవార్త

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషితోపాటు, భారత దేశంలో రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనని స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకరానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి, ధర్మకర్తల మండలి చైర్మెన్ బొల్లం రమేష్ పాలకవర్గానికి చెందిన సభ్యులు తాడబోయిన వెంకన్న, భూక్య వీరు, కొడుమూరు వెంకటేశ్వర్లు, మందుల హేమలత, గంగాధర రాంమూర్తిలతోపాటు దేవాలయ అర్చకులు నందనాచార్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ....ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా తెలంగాణ రాష్ట్రం సాధించిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు.



ప్రపంచంలోని 57 మహా నగరాల్లో హైద్రాబాద్ అవార్డు రావడంలో ముఖ్యమంత్రి కేసిఆర్ చేస్తున్న కృషే ఇందుకు నిదర్శనమన్నారు. గత ఏడాది వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.1కోటితో వివిద అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. దపాలుగా దేవాలయ అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి టేకుల సుశీలయాదగిరిరెడ్డి, ఎంపిపి జాటోతు దేవేందర్, మండల రైతు కోఆర్డీనేటర్ మదుసూదన్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు మెరుగు శంకర్, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు కాలుసాని దామోదర్‌రెడ్డి, జిల్లా రైతు సమితీ సభ్యులు తోట సురేష్, మాజీ మండల యూత్ అధ్యక్షులు బండి రమేష్, పట్టణశాఖ అధ్యక్షులు కొండబత్తిని జగదీశ్వర్, ఉపసర్పంచ్ కర్ల నాగన్న, వివిద గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్ష బరిలో తీవ్రపోటీ

నెల్లికుదురు, జనవరి 10, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష బరిలో తీవ్రపోటీ నెలకొన్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరు అశోక్‌గౌడ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షునితోపాటు కార్యవర్గాన్ని ఎంపిక చేయడం కోసం జిల్లా,మండల,కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డు తూ నూత˘నంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుని నియామకోసం ఏర్పా టు చేసిన సమీ క్షలో మండల కమిటీ అధ్యక్షులుగా నిలపడటానికి దాదాపు 15మంది పార్టీ శ్రేణులు ముందుకు రావడంతో తీవ్ర పోటీ నెలకొందన్నారు. ఈ పోటీలో ఎస్సీ,ఎస్టీ,బిసి,ఓసి సామాజిక వర్గానికి చెందిన పలువురు నేనంటే, నేను అనే రీతిలో ఆసక్తి చూపడంతో పూర్తి స్థాయిలో సంబందిత అభ్యర్థులను డిసిసి పరిశీలించి పిసిసిచే ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. అధ్యక్షునిగా పనిచేయడానికి ఇంతమంది ముందుకురావడంతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి, మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,ఇట్టి దేవేందర్‌రెడ్డి, కిషన్‌రావు, శ్రీపాల్‌రెడ్డి,మౌనేందర్, బాలాజీ నాయక్, కిషన్ నాయక్, తూళ్ళ ప్రణయ్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపు తప్పి బాలుడు మృతి

దంతాలపల్లి, జనవరి 10, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదుపు తప్పి బాలుడు మృతి చెందిన సంఘ టన మండలంలోని కుమ్మరి కుంట్ల గ్రామంలో మంగ ళవారం చోటు చేసుకుంది. ఎస్సై కె. జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం కుమ్మరి కుంట్ల గ్రామానికి చెందిన బోడపుర్తి శ్రీనివాస్ (16) అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై ఇద్దరు స్నేహితులతో కలిసి తన గ్రామంలో ఉన్న ఇద్దరు మిత్రులను కలవడానికి వెళ్లి దంతాలపల్లికి తిరుగు ప్రయాణంలో మార్గ మధ్యలోనే పెట్రోలు అయిపోగా ఇద్దరు స్నేహితులను గున్నేపల్లి వద్ద దింపి పెట్రోలు కోసం మళ్లీ



వెనుకకు వెళుతున్న క్రమంలో వాహనం అదుపుతప్పి ముళ్లపొదల్లోకి దూసుకెళ్లగా తలకు తీవ్ర గాయాలు కాగా వెంటనే స్థానికులు తొర్రూరులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి వెంకన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజావ్యతిరేఖ విధానాలను వ్యతిరేఖిద్దాం : సిపిఐ

బయ్యారం, జనవరి 10, ప్రభాతవార్త

కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలను వ్యతిరేఖిద్దామని సిపిఐ రాష్ట్ర సమితీ సభ్యులు, స్థానిక వైస్ ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం భారత కమ్యునిష్టు పార్టీ సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం నాదెళ్ళ పద్మ అధ్యక్షనత




నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మాటాడుతూ....బిజేపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి పూనుకున్నదన్నారు. ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలను కల్పిండడంలో చిత్తశుద్ధి లేదన్నారు. విభజన చట్టంలో ఉన్న ఏ ఒక్కటికూడా నేరవేర్చలేదన్నారు. బయ్యారంలో ఉక్కు ప్యాక్టరీ నిర్మాణం ఊసేలేదన్నారు. దీనితో నిరుద్యోగులకు మోడీ ప్రభుత్వం మోసం చేస్తున్నదన్నారు. రాష్ట్రప్రభుత్వం అర్హులైన వారందరికి దళితబంధు, డబుల్‌బెడ్ రూం ఇండ్లు, పెన్షన్, రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, సీనియర్ నాయకులు పుసులూరి రంగయ్య, కళింగ రెడ్డి, గంగారబోయిన రాజు, బిచ్యా, నాగేశ్వర్‌రావు, వీరన్న, రాజు, వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ పార్టీలో చేరిన బీసీ సంఘం రైతు విభాగం నాయకుడు

నడికూడ,ప్రభాతవార్త:



తెలంగాణ బీసి రైతు విభాగం రాష్ట్ర నాయకులు వరికెల కిషన్‌రావు భహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అద్యక్షుడు డా.ఆర్,ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆద్వర్యలంలో చేరారు.సందర్భంగా కిషన్‌రావు మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా అ గ్రవర్ణ రాజకీయ పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకు గానే వాడుకోవడం జరిగిందన్నారు.బీఎస్పీ పార్టీ బీసీలకు 70 స్థానాలను కెటాయించి బీసీలను అసెంబ్లీకి పంపడమే లక్ష్యంగా ప్రవీణ్‌కుమార్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.అగ్రవర్ణ రాజకీయ పార్టీలో ఉన్న బీసీలందరూ బీఎస్పీ పార్టీలోకి వచ్చి బహుజన రాజ్యాధికారం కోసం పని చేయాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతికార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

సంగెం, జనవరి 10, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతికార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని సంగెం మండల కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ



ఇంచార్జ్ ఇనుగాల వెంక˘ట్రామ్‌రెడ్డి ఆదేశాల మే రకు సంగెం మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వ ర్యంలోముఖ్య కార్య కర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చొల్లేటి మా ధవరెడ్డి పాల్గొ న్నారు. ఈసందర్భంగా మాదవరెడ్డి మాట్లాడుతూ పర్కాల నియోజకవర్గ స్థాయిలోని ప్రతి మండలంలోని నూతన కాంగ్రెస్ కమిటీలు ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి నాయకత్వంలో భూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్టపర్చాలన్నారు. ఈ నెల 26 నుంచి ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న, హత్‌సే హత్ జోడ్ (చేయి చేయి కలుపుదాం ప్రజల సమస్యలకోసం పోరాడుదాం) అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గవిచర్ల గ్రామ ఎంపీటీసీ గూడ సంపత్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్, మండల నాయకులు పులి సాంబయ్య, మడత కేశవులు, పాక శ్రీనివాస్, దుడ్డి రాజు, మండల యూత్‌కాంగ్రెస్ అధ్య క్షులు ఆగపాటి రాజ్‌కుమార్, సంగెం గ్రామపార్టీ అధ్యక్షులు మెట్టుపల్లి భాస్కర్ ప్రధాన కార్యదర్శి బాషిపాక సదయ్య, కిసాన్‌సెల్ అధ్యక్షులు అచ్చునాగరాజు, బీసీ సెల్ అధ్యక్షులు ఇమ్మడి రవి, ఎస్టి సెల్ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం పిఆర్‌టియు

నెల్లికుదురు, జనవరి 10, ప్రభాతవార్త



ఉపాద్యాయుల సమస్యల పరిష్కారం కోసం పిఆర్‌టియు నిరంతరం కృషి చేస్తుందని పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షులు సొంటిరెడ్డి యుగేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో పిఆర్‌టియు రాష్ట్ర క్యాలేండర్‌ను సంఘం బాద్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లక్ష్మన్, డాక్టర్ శ్రీనివాస్, మద్ది లింగమూర్తి, ఇంద్రసేనారెడ్డి, చంద్రశేఖర్, ఫణీంద్ర, మహేందర్, బ్రహ్మానందం, నగేంద్ర, సంతోష్, అశోక్, ప్రభాకర్, బాగ్యలక్ష్మి, సుధాకర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

**మేచరాజుపెల్లిలో...**

మండలంలోని మెచరాజుపెల్లి జడ్పిఎచ్ఎస్ పాఠశాల ఎచ్ఎం శాగంటి స్వామి చేతుల మీదుగా రాష్ట్రీయ ఉపాద్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్రం ( అర్‌యుపిపి టిఎస్) క్యాలేండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అర్‌యుపిపి టిఎస్ జిల్లా అధ్యక్షులు మడిపల్లి రమేష్, చాంద్, రాజ్‌కుమార్, కరుణాకర్, వెంకటేశ్వర్లు, సంపత్, రమేష్, సింహాద్రీ, రకీబ్, ప్రాథమిక పాఠశాల ఎచ్ఎం సంపత్‌రావు, చంద్ర శేఖర్, జీవన్ కుమార్, బాస్కర్, దేవన్న తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు అఖిలభారత మహాసభలు విజవంతం చేయాలి

హసన్‌పర్తి ప్రబాతవార్త జనవరి 10:

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ ఈ నెలలో 18నుండి22 వరకు నిర్వహించే సిఐటియు 17వ జాతీయ మహాసబలను జయప్రదం చేయాలని మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితి సమీపంలో సిఐటియు మహాసబలు జయప్రదం చేయడానికి జెండా ఆవిష్కరించారు. జాతీయ కమిటి ఇచ్చిన పిలుపులో బాగంగా మండల కన్వీనర్ పుల్లా అశోక్ అధ్యక్షతన నిర్వహించిన ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంకు సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సంథర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు ఉద్యోగ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందని అన్నారు. 1970లో ఇవిర్భవించిన సిఐటియు 50వసంతాలు పూర్తి చేసుకుని 17వ మహాసబలను చేసుకుంటుందని అన్నారు. దోపిడీకి గురైన సమాజం మార్పు కోసం ప్రజలను కార్మికులను చేతన్య వంతం చేయడానికి అనేక పోరాటాలు చేసిందని తెలిపారు.

# మాల్ - మర్రిగూడ రోడ్డు నిర్మాణ పనులపై కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా? ప్రభుత్వ అలసత్వమా?



మర్రిగూడ, జనవరి 10 ప్రభాతవార్త

మండల కేంద్రమైనే మర్రిగూడ - మాల్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని మాల్ పట్టణ కేంద్రంలో మాల్ పరిసర ప్రాంత ప్రజలు, ఆటో యూనియన్ కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి చేల్లం పాండురంగారావు మాట్లాడుతూ మాల్ నుండి మర్రిగూడ వయా నల్లగొండ వెళ్లే రోడ్డు పనులు రెండు కిలోమీటర్ల దూరం మరమ్మత్తులు సాగుతున్నాయన్నారు. ఈ రోడ్డు పనులు నిర్వహించాలని గత జూన్ 22న పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి కలెక్టర్, ఎస్ఈ, ఈఈ, డీఈలను కలిసి వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎట్టకేలకు జూలై 22న రోడ్డు పనులను ప్రారంభించిన కాంట్రాక్టర్ ఇప్పటి వరకు పూర్తి చేయకుండా నత్తనడకన కొనసాగిస్తున్నారన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన రోడ్డు పక్కన నివసిస్తున్న ప్రజలు దుమ్ము ధూళితో అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. కనీసం రోడ్డు పనులు జరిగేటప్పుడు వాటర్ కొట్టాలని ఆలోచన లేని కాంట్రాక్టర్ ఇదేమిటని అడిగితే ప్రభుత్వం డబ్బులు ఇవ్వడం లేదని సాకులు చెబుతున్నారన్నారు. ఇందుకు ప్రభుత్వం భాద్యత వహించాలా లేక కాంట్రాక్టర్‌దే భాద్యతనా అని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రోడ్డు వెంట ప్రయాణించే ప్రయాణీకులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారని, ఈ మధ్యకాలంలో రోడ్డు ప్రమాదం జరిగి ఒకరు మృతి చెందిన ఘటన కూడా చోటుచేసుకుందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం, కాంట్రాక్టర్ దున్నపోతు మీద వర్షం కురిసినట్లుగా ఉందని, ఈ విషయమై దేవరకొండ, మునుగోడు, ఇబ్రహీంపట్నం అధికార పార్టీ ఎమ్మెల్యేలకు పట్టడం లేదా, సమస్య కనిపించడం లేదా అని తక్షణమే సమస్యను పరిష్కరించాలని పాండురంగారావు కోరారు. మంత్రులు జగదీష్‌రెడ్డి, హరీష్‌రావులు మండలానికి ఈ రోడ్డు వెంబడి కాకుండా వేరే దారి వెంట వచ్చి పోతున్నారన్నారు. రెండు రోజుల్లో రోడ్డు పనులు పూర్తి చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని, ఎక్కడికక్కడ దిగ్బంధనం చేస్తామని ఆయన హెచ్చరించారు. అభివృద్ధి ప్రభుత్వమని చెప్పుకునే బిఆర్ఎస్ ప్రభుత్వం తక్షణం అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను పూర్తి చేయాలని లేని పక్షంలో ప్రజాప్రతినిధులు, అధికారుల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, మాజీ ఎంపిటిసి జంగయ్య, గాలయ్య, జహంగీర్, గొల్లపల్లి వెంకటయ్య, కృష్ణ, రాజేష్, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

---

# జనజీవనం స్తంభించే ఫార్మా కంపెనీ అనుమతిని రద్దు చేయాలి

## పరిసర ప్రాంత గ్రామాల ప్రజాప్రతినిధులతో ధర్నా కార్యక్రమంనిర్మాణం ఆపకపోతే గ్రామాల ప్రజలు తిరగబడతారు

మునుగోడు, జనవరి 10 ప్రభాతవార్త

భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని వ్యవసాయాధారిత భూములలో ప్రారంభించే ఫార్మా కంపెనీ ఏర్పాటుతో భవిష్యత్‌లో గ్రామంలోని ప్రజలు వలస వెళ్లే అవకాశం ఉందని, డ్రగ్ కంపెనీ వదిలే రసాయనాల వల్ల నీరు, గాలి కలుషితమై ప్రజలు అనారోగ్యాల బారిన పడతారని ఫార్మా కంపెనీ ఏర్పాటు చేసే పరిసర గ్రామాలు అయిన కిష్టాపురం, ఇప్పర్తి, పలివెల, కోతులారం, మల్లారెడ్డిగూడెం, సర్వేల్ గ్రామాల్లో ప్రజాప్రతినిధులు సర్పంచ్‌లు, ఎంపీటీసిలు ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం నిర్మించే పనులను మంగళవారం కంపెనీకి సంబంధించిన వారితో చర్చించి నిర్మాణ పనులను ఆపేశారు. మండలంలోని కిష్టాపురం గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 356, 357/1ల నందు సన్‌లైట్ ఆక్టివ్ డ్రగ్ ఇంగ్రిడియెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫార్మా కంపెనీ ప్రారంభం అయినట్లయితే అక్కడ మా గ్రామానికి చెందిన రైతుల పంట పొలాలు దెబ్బతింటాయి. ఈ ఫార్మా కంపెనీ ఏర్పాటు చేసే పరివాహకంలోనే వాగు ప్రవహిస్తుందని నీటిలో రసాయన కలుషితాలు చేరి కిష్టాపురం గ్రామంలోని పెద్ద చెరువులోకి చేరుతుంది. దీని వలన చెరువులోని మత్స్య సంపద దెబ్బతిని మత్స్యకారులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ కంపెనీ వెదజల్లే పొగ వలన గాలి కాలుష్యం ఏర్పడి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంటుందన్నారు. దీని వలన భవిష్యత్‌లో గ్రామంలో నివాసం ఉండలేక గ్రామస్తులు వలస వెళ్లే అవకాశం ఉన్నది. మొదట్లో ఇట్టి కంపెనీ వారు అనుమతుల గురించి గ్రామపంచాయితీ కార్యాలయాన్ని సంప్రదించినప్పుడు గ్రామ భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని గ్రామ సభ నందు అనుమతులు జారీ చేయవద్దని తీర్మానం చేయనైనది. భవిష్యత్ తరాల వారిని దృష్టిలో పెట్టుకుని గ్రామంలో వలసలకు తావు లేకుండా పరిశుభ్రమైన వాతావరణంలో నివాసం ఉండాలంటే టీఎస్ ఐపాస్ ద్వారా కంపెనీ అనుమతులు రద్దు చేయాలన్నారు. ఈ కంపెనీ వదిలే రసాయనాల వల్ల గాలి, వ్యవసాయ రంగం, తాగు నీరు, మత్స్యకారుల వ్యవస్థ ప్రజలు అనారోగ్యాల బారిన పడతారని సమృద్ధిగా పంటలు పండే వ్యవసాయ భూముల్లో రసాయనాల కంపెనీలు ఏర్పాటు చేసి చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు జీవనాధారం కరువు ఏర్పడి పరిస్థితి వస్తుంది. రసాయనాలు వదలడం



ద్వారా భూగర్భ జలాలు కలుషితమై ప్రజలు, పశువులు తాగు నీరు కరువై విలవిలలాడాల్సి వస్తుందని జీవనాధారంగా కొనసాగుతున్న వ్యవసాయ భూములను కలుషితం చేసి జనజీవనం స్తంభించే పనులను ప్రభుత్వం తక్షణమే రద్దు చేసి సస్యశ్యామల గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. నిర్మాణం పనులు నిలిపివేసిన కార్యక్రమంలో ఎంపిటిసి భీమనపల్లి సైదులు, పలివెల ఎంపిటిసి చెరుకు శ్రీశైలం, ఇప్పర్తి సర్పంచ్ బొజ్జ సుజాత శ్రీను, కోతులారం సర్పంచ్ జాజుల పారిజాత సత్యనారాయణ, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భవనం శ్రీనివాస్‌రెడ్డి, దాడి శ్రీనివాస్‌రెడ్డి, సర్వేల్ సర్పంచ్ భిక్షపతి, మల్లారెడ్డిగూడెం సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, మైల యాదిరెడ్డి, ఉపసర్పంచ్ ఆకుల అనిల్, వివిధ గ్రామాల ప్రజలు, రైతులు తదితరులు పాల్గొనా ్నరు.

---

# ఆలయాలకు పూర్వ వైభవం తెచ్చిన తెలంగాణ ప్రభుత్వం



కోదాడ రూరల్, జనవరి 10 ప్రభాతవార్త

గత పాలకుల కాలంలో శిథిలమైపోయిన చరిత్ర గల ఆలయాలను తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిధులు కేటాయించి చరిత్ర గల ఆలయాలను తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిధులు కేటాయించి వాటిని అభివృద్ధి చేసి ఆలయాలకు పూర్వ వైభవం తెచ్చామని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని చెరువు కట్ట వద్ద గుట్టపై నిర్మిస్తున్న లింగమంతుల స్వామి ఆలయ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఫిబ్రవరి నెలలో జరిగే జాతర సమయం వరకు ఆలయ నిర్మాణ పనులు పూర్తి చేసి పెద్ద ఎత్తున జాతర నిర్వహించి ఆలయాన్ని ప్రారంభిస్తామన్నారు. కోదాడ ప్రాంత వాసులకు లింగమంతుల స్వామి ఆలయం కొంగుబంగారంగా నిలుస్తుందన్నారు. ఆలయాల నిర్మాణంతో తెలియజేయడమే కాకుండా విలువలతో కూడిన ఆధ్యాత్మికతను సమాజంలో కాపాడవచ్చన్నారు. గుట్టపైకి రూ. 1.30 కోట్లతో ప్రత్యేక రోడ్డు మార్గానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణంలో భాగస్వాములైన దాతలను అభినందించారు. జాతరకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు, వెంపటి మధుసూదన్, ఈదుల కృష్ణయ్య, కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, గుండెల సూర్యనారాయణ, జ్యోతి శ్రీనివాస్‌యాదవ్, వంటిపులి రమా శ్రీనివాస్, షఫీ, కందుల కోటేశ్వరరావు, యాదగిరి, దేవాలయ కమిటీ చైర్మన్ పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఈడీ, ఏఈ, టిఆర్ఎస్ నాయకులు సంపెట ఉపేందర్, బత్తుల ఉపేందర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

---

# మోడల్ స్కూల్స్‌లో ప్రవేశానికి ధరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

## రాష్ట్రంలో 194 మోడల్ స్కూల్స్

## ఏప్రిల్ 16న ప్రవేశపరీక్ష

నడిగూడెం, జనవరి 10 ప్రభాతవార్త

2023-24 విద్యా సంవత్సరంలో తెలంగాణ మోడల్ స్కూల్స్‌లో ఆరవ తరగతిలో ప్రవేశానికి గాను మోడల్ స్కూల్స్ ఉన్నతాధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆరవ తరగతితో పాటు 7 నుండి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు ధరఖాస్తులు చేసుకోవాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. మంగళవారం ధరఖాస్తుల స్వీకరణ ప్రారంభమై ంది. ఫిబ్రవరి 15 వరకు ధరఖాస్తులు చేసుకునేందుకు తుది గడువుగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఏప్రిల్ 16న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఫలితాలను మే 15న విడుదల చేస్తారు. ధరఖాస్తులు చేసుకునే విద్యార్థులు ఆన్‌లైన్‌లో మోడల్ స్కూల్స్ వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోవచ్చు. విద్యార్థులు చెల్లించాల్సిన పరీక్ష ఫీజును కూడా నిర్ణయించారు. జనరల్ విద్యార్థులు రూ. 200, బిసి, ఎస్సీ, ఎస్టీ, వికలాంగ, ఈడబ్ల్యుఎస్ విద్యార్థులు రూ. 125 ఫీజు చెల్లించి ధరఖాస్తులు చేసుకోవాలి. హాల్ టిక్కెట్‌లను ఏప్రిల్ 8 నుండి ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. 6వ తరగతి విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 16న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తారు. 7 నుండి 10వ తరగతి వరకు ధరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుంది. మే 15న ఫలితాలను ప్రకటిస్తారు. రాష్ట్రంలో 194 మోడల్ స్కూల్స్ ఉండగా ఎంపికైన వారి జాబితాలను మే 24న ఆయా పాఠశాలల వారీగా ప్రకటించనున్నట్లు సదరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థుల సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ మే 25 నుండి 31 వరకు చేయనున్నారు. ఆ తరువాత విద్యా సంవత్సరాన్ని ప్రారంభించి తరగతులను



నిర్వహించనున్నారు. రాష్ట్రంలో ఈ మోడల్ స్కూల్స్‌ను 2013లో ప్రారంభించి నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా నోటిఫి కేషన్ జారీ చేసి 6వ తరగతితో పాటు మిగిలిన తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేస్తున్నారు.